Crime Mirror
QR Code
https://epaper.
crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
30-10-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 355

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## పార్ములా ఈ కార్ రేస్ నిర్వహణలో నిధుల గోల్‌మాల్

కెటిఆర్ వ్యక్తిగతంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహణ


నిధుల గోల్‌మాల్‌పై ఎసిబికి మున్సిపల్ శాఖ ఫిర్యాదు

మిగతా 2లో

## రేవంత్ ప్రభుత్వంతో అప్రమత్తంగా ఉండాలి

తప్పడు కేసులతో బెదిరింపులు తప్పడం లేదు

పార్టీ శ్రేణులకు కెటిఆర్ హెచ్చరిక



# దీపావళి ముందు జన్వాడలో సారాబుడ్లు

## మద్యంతో కెటిఆర్ దీపావళి వేడుకలు.. దావత్ అయితే క్యాసినో కాయిన్స్ ఎలా వచ్చాయి

- తప్ప చేయకుంటే రాజ్ పాకాల ఎందుకు తప్పించుకున్నారు
- మూసీ సునరుజ్జీవ ప్రాజెక్ట్ కోసం వెనకడుగు వేసే ప్రసక్తి లేదు
- సమయం వచ్చినప్పుడు మూసీ ప్రాంతంలో పాదయాత్రచేస్తా
- నవంబర్ 1న మూసీ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేస్తాం
- మల్లన్న సాగర్ నుంచి హిమాయత్ సాగర్‌కు నీటి తరలింపు
- త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తాం
- హైడ్రావల్ల రియల్‌ఎస్టేట్ పడిపోయిందన్న వాదన తప్ప
- దేశ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో స్తబ్దత
- 10 నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాది
- అణచివేతతో ప్రజాగ్రహాన్ని మూటగట్టుకోలేను
- ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరిస్తాం
- ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై విచారణ
- విచారణ విషయంలో కక్షసాధింపు ఉండదు
- మీడియాతో చిట్‌చాట్‌లో సింఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** దీపావళి అంటే ఎవరైనా చిచ్చుబుడ్లు కాలుస్తారు. కానీ, జన్వాడ ఫామ్‌హౌస్‌లో మాత్రం సారాబుడ్లు బయటికొచ్చాయి. అనధికార విదేశీ మద్యంతో కేటీఆర్ దీపావళి జరుపుకొంటున్నారా? జన్వాడ ఫామ్‌హౌస్‌పై భారాస కట్టుకథలు హాస్యాస్పదం. ప్రభుత్వం చేసే మంచి పనులకు మీడియా సహకరించాలి..అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల విందుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. మంగళవారం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. మాకు దీపావళి అంటే చిచ్చు బుడ్లు.. వాళ్లకు మాత్రం సారా బుడ్లు‘ అని విమర్శించారు. దీపావళి దావత్ అలా చేస్తారని తమకు తెలియదని ఎద్దేవా చేశారు. ఏమీ చేయకపోతే రాజ్ పాకాల ఎందుకు పారిపోయారని ప్రశ్నించారు. ముందస్తు బెయిల్ ఎందుకు అడిగారని నిలదీశారు. ఇంటి దావత్‌లో క్యాసినో కాయిన్స్, విదేశీమద్యం ఎందుకని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మూసీ పరివాహకంలో సమయం వచ్చినప్పుడు పాయాత్ర చేస్తా. అవసరమైతే వాడపల్లి నుంచి వికారాబాద్ వరకు పాదయాత్ర చేస్తా.

- మిగతా 2వ పేజీలో

## కొనసాగుతున్న లోకేశ్ అమెరికాపర్యటన

- పెట్టుబడులే లక్ష్యంగా ప్రముఖులతో భేటీ
- మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో చర్చలు
- శంతను నారాయణన్‌తోనూ లోకేశ్ భేటీ
- ఆపిల్ సంస్థ కార్యాలయం సందర్శన

అమరావతి,అక్టోబర్ 29(ఆర్ఎన్ఎ): పెట్టుబడులే లక్ష్యంగా అమెరికాల పర్యటిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పలువురు ప్రముఖులను కలిసి చర్చిస్తున్నారు. ఎపి పెట్టుబడులకు అనుకూలమని చెబుతున్నారు.



మిగతా 2లో



## కేరళ ఆలయంలో బాణసంచా పేలుడు

తొక్కిసలాట.. 150 మందికి గాయాలు



మిగతా 2లో

మీకు సేవ చేయలేకపోతున్నా..

## క్షమించండి

పశ్చిమ బెంగాల్, ఢిల్లీలోని వృద్ధులకు మోదీ క్షమాపణలు

‘ఆయుష్మాన్ భారత్‌’లో రెండు రాష్ట్రాలు చేరకపోవడంపై ఆగ్రహం

‘ఆయుష్మాన్ భారత్– ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన’కు శ్రీకారం

# ఆస్తుల పంపకం జరగనే లేదు

## షర్మిలకు అన్యాయం చేయడం తగదు

- వైఎస్ ఆస్తుల్లో ఇద్దరికీ సమాన వాటా ఉంది
- తల్లిగా ఇద్దరికీ న్యాయం జరగాలన్నదే ఆకాంక్ష
- అబద్దాలు చెబుతున్న వైవి సుబ్బారెడ్డి, విజయసాయి రెడ్డి
- వైఎస్ అభిమానులకు భార్య విజయమ్మ బహిరంగ లేఖ

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆస్తులు పంచారన్నది అవాస్తవమని ఆయన భార్య వైఎస్ విజయమ్మ తేల్చిచెప్పారు.తాను అడ్డుకోవడానికి ఎంత ప్రయత్నించినా.. జరగ కూడనివి అన్ని తన ముందే జరిగిపోతున్నాయని ఆమె ఆవేదన చెందారు.



మిగతా 2లో



## బూతుపురాణంలో కెసిర్ కుటుంబ దిట్ట

తండ్రి బాటలోనే నడుస్తున్న కెటిఆర్

- దీపావళికి పూజలు చేయాలి...దావత్‌లు చేస్తారా
- మూసీ పునరుద్దరణకు వ్యతిరేకం కాదు
- మీడియాతో కేంద్రమంత్రి బండి సంజయ్

**విశాఖపట్నం, (క్రైమ్ మిర్రర్):** కేసీఆర్ కుటుంబంలో అంతా బూతులే మాట్లాడుతారని, కెసిఆర్ బాటలో ఇప్పుడు కెటిఆ÷– నడుస్తున్నాడని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.వారిది బూతుపురాణం కుటుంబమని..

# పార్ములా ఈ కార్ రేస్ నిర్వహణలో నిధుల గోల్‌మాల్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** పార్ములా ఈ కార్ రేస్ నిర్వహణకు సంబంధించి నిధుల గోల్‌మాల్ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. కెటిఆర్ మంత్రిగా ఉన్న సమయంలో ఫార్ములా వన్ కోసం పెద్ద ఎత్తున ప్రయత్నాలు సాగాయి. ఇందులో నిధుల దుర్వినియోగం జరిగినట్లు గుర్తించారు. దీంతో దీనిని పూర్తి రద్దు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. ఈ క్రమంలో ఫార్ములా ఈ కార్ రేసింగ్ కోసం జరిపిన కేటాయింపులపై ఏసీబీకి మున్సిపల్ శాఖ అధికారులు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై విచారణ జరపాలని మున్సిపల్ శాఖ కోరింది. కోట్లల్లో నిధులు బదిలీలు జరగడంపై మున్సిపల్ శాఖ విచారణ కోరింది. నిబంధనలు పాటించకుండా ఎమ్ఏయూడీ నిర్వహణ సంస్థ ఎఫ్ఈఓకు రూ. 55కోట్ల చెల్లింపులు జరిగాయి. ఒప్పందంలో పేర్కొన్న అంశాలు పాటించకపోవడంతో ఫార్ములా ఈ రేసింగ్ సెషన్ -10 రద్దు అయ్యింది. బోర్డు, ఆర్థికశాఖ నుంచి ముందస్తు అనుమతి లేకుండానే రూ.55 కోట్లు విదేశీ సంస్థకు నిధుల చెల్లింపులు జరిగాయి. కాగా.. గత ఏడాది ఫిబ్రవరి-11న హైదరాబాద్‌లో హుస్సేన్‌సాగర్ చుట్టూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 2.8 కి.మీ. ట్రాక్‌లో మొదటి ఫార్ములా-ఈ కార్ల పోటీ జరిగింది. సీజన్-9 ఫార్ములా-ఈ రేస్ నిర్వహణకు రూ.200 కోట్లు ఖర్చయింది. ఇందులో ఈవెంట్ నిర్వాహక సంస్థలైన గ్రీన్‌కో రూ.150కోట్లు, హైదరాబాద్ రేసింగ్ లిమిటెడ్ రూ.30 కోట్లు ఖర్చుచేశాయి. రహదారులు, ఇతర మౌలిక వసతులకు హెచ్ఎండీఏ రూ.20 కోట్లు ఖర్చు చేసింది. ఇది విజయవంతం కావడంతో 2024 ఫిబ్రవరి 10న మరోసారి నిర్వహించేందుకు ఫార్ములా-ఈ ఆపరేషన్‌తో ఎంఏయూడీ 2023 అక్టోబరులో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకు హెచ్ఎండీఏ రూ.55 కోట్లు ఎఫ్ఈవోకు చెల్లించింది. ఈవెంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఫెసిలిటేటర్‌గా ఉండి.. ఖర్చంతా ప్రైవేటు సంస్థలైన గ్రీన్కో, ఫార్ములా-ఈనే భరించాల్సి ఉంది. కానీ.. గత సీజన్‌లో ప్రధాన భాగస్వామిగా ఉన్న గ్రీన్కో సంస్థను తొలగించి దానిస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం ఉండేలా సీనియర్ ఐఏఎస్ ఒకరు సొంత నిర్ణయం తీసుకున్నారు. ఆ సమయంలో రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. అటు ప్రభుత్వ పెద్దలకు తెలియకుండా, ఎన్నికల సంఘం అనుమతి తీసుకోకుండా, కనీసం ఆర్థికశాఖ దృష్టికి తీసుకెళ్లకుండానే ఆ ఉన్నతాధికారి ఈవెంట్ నిర్వహణకు హెచ్ఎండీఏ నుంచి రూ. 55 కోట్లు ముందస్తు చెల్లింపులు చేశారు.

# రేవంత్ ప్రభుత్వంతో అప్రమత్తంగా ఉండాలి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తిగా విఫలమయ్యారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తమ వైఫల్యాలను, అవినీతిని ఎండగడుతున్నందుకు బీఆర్ఎస్ పార్టీ మీద వాళ్లు అసహనంతో ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తిచూపడంలో మద్దతు పలికిన బీఆర్ఎస్ నాయకులు, సోషల్‌మీడియా వారియర్స్‌కు ఈ సందర్భంగా కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. గత రెండు రోజులుగా మనం చూసింది సుదీర్ఘమైన రాజకీయ కక్ష సాధింపుల ప్రహసనంలో తొలి అంకం మాత్రమే అని కేటీఆర్ అన్నారు. రానున్న రోజుల్లో అనేక విధాలుగా బురదజల్లేందుకు ప్రయత్నిస్తారని చెప్పారు. అందుకే ఈ కుట్రలు, వ్యక్తిగత దాడులు, అబద్ధపు ప్రచారాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అక్రమ కేసులు పెడతారని.. డీప్‌ఫెక్ టెక్నాలజీతో వీడియోలు వదులుతారని.. పెయిడ్ ఆర్టిస్టులతో నాటకాలు వేస్తారని కేటీఆర్ అన్నారు. బీజేపీ, కాంగ్రెస్, టీడీపీలు తమ పెయిడ్ సోషల్‌మీడియా ట్రోల్స్ అందరూ మనపై దాడికి ఏకమవుతారని పేర్కొన్నారు. ఈ దాడులను చూసి ఆగం కావద్దని.. ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటంలో ఏ మాత్రం పక్కకు జరగవద్దని సూచించారు. తెలంగాణ ప్రజల బాగు కోసం మనం చేస్తున్న పోరాటాన్ని కొనసాగిద్దామని కేటీఆర్ అన్నారు.

# కేరళ ఆలయంలో బాణసంచా పేలుడు

(మొదటి పేజీ తరువాయి)

కాసర్‌గడ్(కేరళ): కేరళలోని ఓ ఆలయంలో జరిగిన తెయ్యం(కాళియాట్టం) ఉత్సవాల్లో అపశ్రుతి చోటు చేసుకుంది. దేవాలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున నిల్వ ఉంచిన బాణసంచా హఠాత్తుగా పేలడంతో తొక్కిసలాట జరిగి సుమారు 154 మంది గాయపడ్డారు. వీళ్లలో 10 మంది తీవ్రమైన కాలిన గాయాలతో బాధపడుతున్నారు. తెయ్యం లేదా కాళియాట్టం అనేది ఉత్తర కేరళ ప్రాంతంలోని ఆలయాల్లో నిర్వహించే పురాతన కళా ప్రదర్శన. అయితే, కాసర్‌గడ్ జిల్లాలోని నీలేశ్వరం పట్టణ సమీపంలోని వీరర్కవు దేవాలయంలో సోమవారం రాత్రి తెయ్యం ఉత్సవం జరుగుతుండగా ప్రమాదం జరిగింది. ఉత్సవాల కోసం ఆలయ ప్రాంగణంలోని ఓ రేకుల షెడ్డులో పెద్ద ఎత్తున బాణసంచా నిల్వ ఉంచారు. ఆలయానికి వచ్చిన వందలాది మంది భక్తులు తెయ్యం ప్రదర్శన చూస్తుండగా ఆ షెడ్డులో పేలుడు సంభవించింది. పేలుడు శబ్దంతో జనం ఒక్కసారిగా పరుగులు తీయడంతో తొక్కిసలాట జరిగింది.

# కొనసాగుతున్న లోకేశ్ అమెరికా పర్యటన

తాజాగా రెండ్ మండ్‌లో మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో పాటు శాన్ ఫ్రాన్సిస్కోలో అడోబ్ సీఈఓ శంతను నారాయణ్‌తో భేటీ అయిన లోకేష్... ఏపీలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రగతిశీల ప్రభుత్వం ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలతో ముందుకు సాగుతోందనీ, ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు పెట్టుబడులకు అన్నివిధాల అనుకూలమైన ప్రాంతమని చెప్పారు. ముందుగా సత్య నాదెళ్లతో జరిగిన సమావేశంలో క్లౌడ్-ఆధారిత ప్లాట్‌ఫామ్‌లను అమలు చేయడం, డేటా అనలిటిక్స్ కోసం ఏఐని ఉపయోగించడం, సైబర్ సెక్యూరిటీని మెరుగుపరచడం, స్మార్ట్ సిటీ కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం అనుసరించే డిజిటల్ గవర్నెన్స్ విధానాలకు మైక్రో సాఫ్ట్ సహకారాన్ని అందించాలని లోకేష్ కోరారు. ఏఐ ప్రాజెక్టులకు అనువుగా ఉన్న అమరావతిని ఏఐ క్యాపిటల్‌గా తయారు చేయాలని భావిస్తున్నామని, ఇందులో భాగంగా అమరావతి లో ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నామని లోకేష్ వివరించారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అత్యాధునిక మౌలిక సదుపాయాలు, డైనమిక్ టెక్ పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని, వ్యూహాత్మక భాగస్వామ్యం, ఆవిష్కరణల కోసం ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయాల్సింది గా కోరారు.

# దీపావళి ముందు జన్వాడలో సారాబుడ్లు

(మొదటి పేజీ తరువాయి)

భారాస అక్రమ సొమ్ముతో సామాజిక మాధ్యమాల్లో విష ప్రచారం చేస్తోంది. ఎంతో ఆలోచించి హైడ్రాను రంగంలోకి దించాం. హైడ్రాపై దేశమంతా తెలిసేలా భారాస ప్రచారం చేసింది. హైడ్రా వల్ల రియల్ ఎస్టేట్ పడిపోయిందనడం సరికాదు.. దేశ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో స్తబ్దత వచ్చింది.సినిమాల్లో రాజమౌళి, వర్మ.. ఇద్దరిది వేర్వేరు స్టయిల్. రాజకీయాల్లో నా స్టైల్ నాది.. కేటీఆర్ స్టైల్ కేటీఆర్‌ది. రాజకీయంగా కేసీఆర్ పనైపోయింది. రూ.7.50 లక్షల కోట్ల అప్పులు కేసీఆర్ మిగిల్చి వెళ్లారు. రుణమాఫీలో సాంకేతిక లోపాలు ఉన్నవి మాత్రమే ఆగాయి. 10 నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. టీజీపీఎస్సీ నియామకాల్లో 90శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలకే. నాది చిన్నవయస్సు.. రాజకీయంగా ఇంకా భవిష్యత్తు ఉంది. అణచివేతతో ప్రజాగ్రహాన్ని మూటగట్టుకోలేను. అందరి విషయం లోనూ ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరిస్తాం అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లపై విచారణ జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విచారణ విషయంలో కక్షసాధింపు ఉండదని తేల్చిచెప్పారు. దర్యాప్తు సంస్థల నివేదికల ఆధారంగానే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. రాజకీయంగా నష్టం జరిగినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రజలకు చేయాలనుకున్న మేలు చేసి తీరతామని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. మూసీపై ముందడుగే.. వెనకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు. నిర్ణయం తీసుకునే ముందే వెయ్యిసార్లు ఆలోచిస్తామని అన్నారు. నిర్ణయం తీసుకున్నాక వెనక్కి తగ్గేదే లేదని తేల్చిచెప్పారు. నవంబర్ 1వ తేదీన మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు పనులు మొదలు పెడుతున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తొలుత బాపూఘాట్ నుంచి పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. నవంబరులో ప్రాజెక్టు పనులకు టెండర్లు పిలుస్తామని చెప్పారు. ప్రాజెక్టు పనులపై ప్రతిపక్షాలతో చర్చలకు సిద్ధమన్నారు. త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు. భారాస నేతలు మూసీ పునరుజ్జీవంపై అభ్యంతరాలను తెలియజేయాలి. నన్ను కలవడానికి ఇబ్బంది అయితే మంత్రులు, అధికారులను కలిసి చెప్పొచ్చు. బాపూఘాట్ నుంచి వెనక్కి 21 కి.మీ అభివృద్ధి చేస్తాం. మల్లన్న సాగర్ నుంచి మూసీకి నీరు తరలిస్తాం. మల్లన్నసాగర్ నుంచి గోదావరి నీటి తరలింపునకు నవంబరులో టెండర్లు పిలుస్తాం. మూసీ అభివృద్ధి అధ్యయనానికి నగర ప్రజాప్రతినిధులను పంపుతాం. నగర ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లను సియోల్‌కు పంపుతాం. మూసీ పునరుజ్జీవంపై కావాలనే చర్చకు తెరలేపాను. ఈ చర్చ కారణంగా ప్రజలకు అవగాహన కలిగింది. మూసీని బాగు చేసేవాడొకడు వచ్చాడని ప్రజలకు తెలిసింది. ఈ ప్రాజెక్టు ద్వారా పర్యాటకం అభివృద్ధి చెందుతుందని సిఎం రేవంత్

వివరించారు. మూసీ కోసం భూమిలిచ్చేవారికి వందశాతం సంతృప్తి చెందేలా ప్యాకేజీ ఇస్తాం. ప్రజలను కష్టపెట్టి భూములు తీసుకోబోం. .బాపూఘాట్ దగ్గర బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మిస్తామని తెలిపారు. బాపూఘాట్ దగ్గర అభివృద్ధి కోసం ఆర్మీ స్థలం అడిగామని చెప్పారు.15 రోజుల్లో ఎస్టీపీలకు టెండర్లు వేస్తామని తెలిపారు. మూసీ వెంట అంతర్జాతీయ వర్సిటీ, గాంధీ ఐడియాలజీ సెంటర్..రీక్రియేషన్ సెంటర్, నేచర్ క్యూర్ సెంటర్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. మల్లన్న సాగర్ నుంచి గోదావరి జలాలను తెచ్చి గండిపేటలో పోస్తామని తెలిపారు. దీనికి సంబంధించి ట్రంక్ లైన్ కోసం నవంబర్ మొదటి వారంలో టెండర్లు పిలుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రాజెక్టును ఎన్జీవోలు వ్యతిరేకిస్తే అర్థం ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస ఎందుకు వ్యతిరేకిస్తుందో అర్థం కావట్లేదు. కేటీఆర్ ప్రపంచస్థాయి మేధావిని అనుకుంటారు. మూసీని బాగు చేసే అంశంలో కేటీఆర్ తన ఆలోచనలు చెప్పొచ్చు. అంతర్జాతీయ అవగాహన ఉన్న ఆయనకు మూసీని ఎలా బాగు చేయాలో తెలియదా? ఈ ప్రాజెక్టుపై కేటీఆర్ నుంచి సలహాలు ఆహ్వానిస్తున్నా. కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల తమ ప్రతిపాదనలు తెలపాలి. నేను ఫుట్‌బాల్ ప్లేయర్‌ని.. గేమ్ ప్లాన్‌పై నాకు స్పష్టత ఉంది. 55 కి.మీ మూసీ పునరుజ్జీవం పూర్తయితే అద్భుతనగరం ఆవిష్కృతమవుతుందని వివరించారు. ముఖ్యమంత్రి అవ్వాలనుకున్న నా కల నెరవేరింది. ముఖ్యమంత్రి పదవి కంటే పెద్ద కలలు నాకు వేరే ఏమీ లేవు...అందువల్ల వచ్చిన అవకాశంతో మంచి చేయాలన్న సంకల్పంతో ఉందుకు సాగుతున్నామని అన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినా.. నేను రుణమాఫీ చేశా. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నాం. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం.. ఫీజు రీయింబర్స్ మెంట్ చేశాం అని అన్నారు.

# ఆస్తుల పంపకం జరగనే లేదు



వైవీ సుబ్బారెడ్డి, విజయసాయి రెడ్డి ఎన్నో అసత్యాలు చెప్పారని అన్నారు. ఈ మేరకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులకు ఆయన సతీమణి విజయమ్మ బహిరంగ లేఖ రాశారు. అబద్దాల పరంపర కొనసాగుతుందని చెప్పారు. జగన్, షర్మిల పేరిట వైఎస్ కొన్ని ఆస్తులు పెట్టారని తేల్చిచెప్పారు. ఇది ముమ్మాటికీ ఆస్తులు పంపకం కాదని అన్నారు. షర్మిలకు వైఎస్సార్ ఆస్తులు ఇచ్చారని లిస్టు చదివారు. అలాగే జగన్ పేరిట పెట్టిన ఆస్తుల జాబితా కూడా చదివి ఉండాల్సింది. ఆడిటర్‌గా ఉన్న విజయసాయిరెడ్డికి అన్నీ తెలుసు. ఇంటి బంధువుగా ఎంవోయూపై వైవీసుబ్బారెడ్డి సంతకం చేశారు. మీడియాలో అవాస్తవాలు మాట్లాడటం బాధ కలిగించింది. అబద్ధాల పరంపర కొనసాగకుండా ఉండేందుకే నిజం చెబుతున్నా. అమ్మగా నాకు ఇద్దరు సమానమే.. అలాగే వైఎస్సార్ మాట కూడా ముఖ్యమే. ఆస్తులు ఇద్దరు బిడ్డలకు సమానం అనేది నిజం. నలుగురు పిల్లలకు ఆస్తులు సమానంగా ఉండాలన్నది వైఎస్సార్ ఆజ్ఞ. బాధ్యత గల కొడుకుగా జగన్ ఆస్తులను సంరక్షించాలి. ఆ మేరకు వైఎస్సార్ చివరి రోజుల్లో ఆయనకు జగన్ మాట ఇచ్చారు. నాన్న నీ తర్వాత పాప మేలు కోరే వారిలో నేనే మొదటివాడిని అని.. వైఎస్సార్‌కు జగన్ మాట ఇవ్వడం కూడా నిజం. ఈ విషయం 'నాలో నాతో వైఎస్సార్' పుస్తకంలో ఎప్పుడో రాశానని విజయమ్మ స్పష్టం చేశారు. అమ్మగా నాకు ఇద్దరూ సమానమే. అలాగే ఆస్తులు ఇద్దరికీ సమానమనేది నిజం. అయితే ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు బాధ కలిగిస్తున్నాయి. తల్లిగా అన్యాయం జరిగిన బిడ్డ పక్షాన ఉండటం నా విధి, ధర్మం. ఇంట్లో ఒకబిడ్డకు ఇంకోబిడ్డ అన్యాయం చేస్తుంటే చూసి తట్టుకోవడం కష్టం. హక్కు ఉంది కాబట్టే పాప షర్మిలకు రూ.200 కోట్ల డివిడెండ్లు ఇచ్చారు. పాపకు హక్కు ఉంది కాబట్టే ఎంవోయూ రాసుకున్నారు. ఎంవోయూలో ఉన్న సరస్వతి షేర్స్ వందశాతం.. ఎంవోయూలో లేని యలహంక ప్రాపర్టీ వందశాతం వెంటనే ఇస్తానని.. జగన్ అప్పుడే మాట ఇచ్చి సంతకం పెట్టాడు. వైఎస్సార్ ఉన్నప్పుడు ఆస్తులు పంచలేదు.. అందరం కలిసే ఉన్నాం. ఇప్పుడు ఉన్నవన్నీ కుటుంబ ఆస్తులేనని వివరించారు. అన్నీ తెలిసీ ఇప్పుడు విజయసాయిరెడ్డి అవాస్తవాలు మాట్లాడారు. వీటన్నింటికీ అప్పుడు.. ఇప్పుడూ నేనే సాక్షిని. అటాచ్‌మెంట్‌లోలేని ఆస్తుల్లోనూ పాపకు అన్యాయం జరిగింది. రాజకీయాల్లో జగన్ చెప్పినట్టే పాప చేసింది. ఇష్టం వచ్చినట్టు మాట్లాడవద్దని అందరినీ కోరుతున్నానని విజయమ్మ తన లేఖలో వెల్లడించారు.

## మీకు సేవ చేయలేకపోతున్నా..

# క్షమించండి

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్, ఢిల్లీ ప్రభుత్వాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విరుచుకుపడ్డారు. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకాన్ని ఆయా రాష్ట్రాల్లో అమలు చేయడం లేదని, అక్కడి ప్రభుత్వాలు రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాడుతుండడమే ఇందుకు కారణమని మండిపడ్డారు. ఆ రెండు రాష్ట్రాల్లో వృద్ధులకు ఉచితంగా వైద్యం లభించకపోవడం చూసి చాలా బాధపడుతున్నానని చెప్పారు. వారికి సేవ చేసే అదృష్టం రాకపోవడం పట్ల చింతిస్తున్నానని తెలిపారు. ఆ వృద్ధులను క్షమాపణ కోరుతున్నానని పేర్కొన్నారు.దఆయుష్మాన్ భారత్‌ను మరింత విస్తరింపజేస్తూ 70 ఏళ్లు దాటిన వారందరికీ ఈ పథకం వర్తించేలా ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన(ఏబీ%-%పీఎంజేఏవై)ను మోదీ మంగళవారం శ్రీకారం చుట్టారు. తొమ్మిదో ఆయు ర్వేద దినోత్సవం, ధన్వంతరి జన్మదినోత్సవం సందర్భంగా వైద్య రంగానికి సంబంధించి రూ.12,850 కోట్లకుపైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభించారు. 70 ఏళ్లు దాటిన వారిని ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకం పరిధిలోకి తీసుకొస్తానని సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని ఈరోజు నెరవేరుస్తున్నానని తెలిపారు.ఏబీ%-%పీఎంజేఏవైతో 4 కోట్ల మంది లబ్ధి పొందుతారని వెల్లడించారు. ప్రధాని మోదీ ఇంకా ఏం మాట్లాడారంటే.. "70 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఆయుష్మాన్ వయ వందన కార్డులు అందజేస్తాం. వీటితో ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్యం పొందవచ్చు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 14,000కుపైగా ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి కేంద్రాలు పని చేస్తున్నాయి. వీటిలో 80 శాతం డిస్కౌంట్‌తో ఔషధాలు లభిస్తున్నాయి. ఈ కేంద్రాలతో పేదలు, మధ్యతరగతికి రూ.30,000 కోట్ల మేర లబ్ధి కలిగింది. స్టెంట్లు, మోకాలి ఇంప్లాంట్ల వంటి పరికరాల ధరలు తగ్గించడంతో సామాన్య ప్రజలకు రూ.80,000 కోట్లు ఆదా అయ్యాయి. దేశంలో గత పదేళ్లలో దాదాపు లక్ష ఎంబీబీఎస్, ఎండీ సీట్లు అందుబాటులోకి వచ్చాయి. రాబోయే ఐదేళ్లలో మరో 75,000 సీట్లు రాబోతున్నాయి. వైద్య విద్య నిరుపేదలకు సైతం సులభంగా అందుబాటులోకి రావాలన్నదే మా లక్ష్యం" అని ప్రధానమంత్రి ఉద్ఘాటించారు. దేశంలో యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లభించేలా, వారి ఆకాంక్షలు నెరవేరేలా ఒక పటిష్టమైన వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. గరిష్ట సంఖ్యలో యువతకు ఉపాధి కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. మంగళవారం 'రోజ్‌గార్ మేళా'లో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన 51,000 మందికి వర్చువల్‌గా నియామక పత్రాలు అందజేశారు. అంతరిక్షం, సెమీకండక్టర్ల వంటి ఆధునిక రంగాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, దాంతో పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. దేశ ప్రజలకు ప్రధాని మోదీ ధన్‌తేరాస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# బూతుపురాణంలో కెసిర్ కుటుంబ దిట్ట

ఉదయం లేస్తే చాలు ఆ పార్టీ నేతలు అందరూ బూతులే మాట్లాడుతారని బండి సంజయ్ అన్నారు. వాళ్లు చేస్తే సంసారం మిగిలిన వాళ్ళు చేస్తే వ్యభిచారం అన్నట్టు మాట్లాడతారని మండిపడ్డారు. కేసీఆర్ తిట్టినట్లు బూతులు ఎవరు తిట్టలేదని.. తండ్రి లాగే కొడుకు కేటీఆర్ ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఆ మేరకు మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. బూతులు తిట్టేవాడు నోటీసిస్తే దానికి విలువ ఉంటుందా. నేనెప్పుడూ తిట్టలేదు.. కేవలం విమర్శ మాత్రమే చేశాను. కేటీఆర్ పంపిన నోటీసుకు నేను సమాధానం కూడా ఇచ్చాను.. అంతేకాదు నోటీసుకు నోటీసు కూడా ఇచ్చానని తెలిపారు. అలాగే జన్వాడ ఫామ్ హౌస్ ఘటనకు సంబంధించి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపైనా కేంద్రమంత్రి విమర్శలు గుప్పించారు. ఫామ్ హౌస్‌లో దావతులు పెట్టడానికి సిగ్గుండాలని అన్నారు. దసరాకి దావతులు చేసుకుంటారు... దీపావళికి ఎవరైనా దావతులు చేసుకుంటారా. దీపావళికి దావతులు కాదు.. లక్ష్మీ పూజలు చేసుకోవాలని అంటూ హితవుపలికారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని నామరూపాలు లేకుండా చేస్తామన్నారు. పోలీసులు దాడి చేసినప్పుడు రాజ్ పాకాల పోలీసులు పక్కనే ఉన్నారని.. తర్వాత మాయమైపోయాడన్నారు. ఫామ్ హౌస్‌లో కేసీఆర్ కొడుకు కుటుంబ సభ్యులను తప్పించింది ఎవరని ప్రశ్నించారు. చివరికి కొండను తవ్వి ఎలుకను కూడా రేవంత్ సర్కార్ పట్టలేకపోయిందంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో ఆర్ కే హెచ్ సర్కార్ నడుస్తోందని అంటే...రేవంత్, కేటీఆర్, హరీష్ రావు అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌లో బావా బామ్మర్దుల పంచాయతీ నడుస్తోందన్నారు. కేసీఆర్ కొడుకుకి ట్విట్టర్ టిల్లు అని పేరు పెట్టినట్లు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒకటే అని అన్నారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ కొడుకు ఇద్దరూ ఒకటే అని.. తనకు భయపడి కేసీఆర్ కొడుకు నోటీసు ఇచ్చారన్నారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఏమైనా అయితే కేసీఆర్ మాట్లాడరని.. జైలుకు వెళ్లినా స్పందించరన్నారు.



## వారం రోజుల్లో కెటిఆర్ క్షమాపణలు చెప్పాలి

### లీగల్ నోటీసులకు సమాధానం ఇచ్చిన బండి సంజయ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కేటీఆర్ లీగల్ నోటీసులకు కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటుగా సమాధానం ఇచ్చారు. నోటీసుల్లో కేటీఆర్ ఆరోపణలు అవాస్తవమని అన్నారు. కేటీఆర్ పేరును తాను ఎక్కడా ప్రస్తావించలేదన్నారు.కేటీఆర్ తన లీగల్ నోటీసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగతంగా ఎవరిపైన విమర్శలు చేయడం తన ఉద్దేశం కాదన్నారు.. రాజకీయాల్లో ఒకరినొకరు విమర్శలు చేసుకోవడం సహజమన్నారు. ఏడు రోజుల్లో కేటీఆర్ తన



ఆరోపణలకు క్షమాపణలు చెప్పాలని లేకపోతే.. తాను చట్టపరమైన చర్యలు తీసుకుంటానని చెప్పారు. కేటీఆర్ నోటీసులకు బదులిచ్చా..తిరిగి తాను కూడా నోటీసులిస్తానని బండి సంజయ్ చెప్పారు. బూతులు తిట్టే వాళ్లు నోటీసులివ్వడమేంటని బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ బావమరిది మందు దందాలో దొరికితే బీఆర్ఎస్ నేతలు ధర్నా చేయడమేంటని ప్రశ్నించారు. కేసీఆర్ లేకపోతే కేటీఆర్ ను ఎవరూ పట్టించుకోరన్నారు. బీజేపీ మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు ..కానీ పేదల జోలికి వస్తూ ఊరుకోమన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు వెంటాడుతామని చెప్పారు. బీఆర్ఎస్ ను నామ రూపాల్లేకుండా చేస్తామని బండి సంజయ్ హెచ్చరించారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పొన్నం

### కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు రాకుండా చూడాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్



**సిద్దిపేట, (క్రైమ్ మిర్రర్):** సన్న వడ్లకు ఈ సీజన్ నుంచే రూ. 500 బోనస్ ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. పత్తి, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు తూకం పేరిట రైతులను మోసం చేసే వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నవంబర్, డిసెంబర్ లోపు రూ. 2లక్షల లోపు రైతుల అందరికి రుణమాఫీ జరుగుతుందన్నారు మంత్రి పొన్నం. రూ 2 లక్షల పైన ఉన్న రైతుల కోసం కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. గత ప్రభుత్వం కంటే భిన్నంగా రైతుల ఇబ్బంది లేకుండా పత్తి, ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు పొన్నం. ఈమారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు ఆయిల్ ఫామ్ తోటల పెంపకంపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. రైతుల కోసం సాంకేతిక పరమైన పని ముట్లు అందజేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు పొన్నం.

## మళ్లీ టిడిపి గూడికి బాబూమోహన్

### సభ్యత్వం తీసుకున్న ఫోటో విడుదల

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణకు చెందిన సీనియర్ నేత, నటుడు బాబుమోహన్ కేఏపాల్ కు షాక్ ఇచ్చారు. టీడీపీ సభ్యత్వం తీసుకున్నట్లు సోషల్ మీడియాలో వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో మెంబర్ షిప్ తీసుకున్న ఫోటోను ఆయన విడుదల చేశారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు బీజేపీని వీడి ప్రజాశాంతి పార్టీలో చేరిన ఆయన మళ్లీ కొన్ని రోజుల గడవక ముందే ప్రజాశాంతి పార్టీకి దూరంగా ఉన్నారు . 2024 ఆగస్టులో టీడీపీ అధినేత చంద్రబాబును బాబు మోహన్ కలిశారు. లేటెస్ట్ గా పార్టీ సభ్యత్వం తీసుకున్నట్లు ప్రకటించారు. బాబు మోహన్ 1999లో ఉమ్మడి మెదక్ జిల్లా ఆందోళ్ నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున ఎమ్మెల్యేగా గెలిచారు. సాంఘిక సంక్షేమశాఖ మంత్రిగా పనిచేశారు. మళ్లీ 2004, 2014లో కాంగ్రెస్ అభ్యర్థి దామోదర రాజనర్సింహపై గెలిచారు. 2018లో బీఆర్ఎస్ నుంచి టికెట్ రాకపోవడంతో బీజేపీలో చేరి.. బీఆర్ఎస్ అభ్యర్థి క్రాంతికిరణ్ చేతిలో ఓడిపోయారు. 2023లో బీజేపీ నుంచి పోటీ చేసి దామోదర రాజనర్సింహ చేతిలో ఓడిపోయారు. లోక్ సభ ఎన్నికలకు ముందు 2024 ఫిబ్రవరి 7న బాబు మోహన్ బీజేపీకి రాజీనామా చేశారు. కిషన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేసి పార్టీకి గుడ్ బై చెప్పారు. మార్చి 4న ప్రజాశాంతి పార్టీలో చేరారు. మళ్లీ లేటెస్ట్ గా టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు.



## మైనర్ బాలికపై సామూహక అత్యాచారం

**సిద్దిపేట, (క్రైమ్ మిర్రర్):** సిద్దిపేట జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. హుస్నాబాద్ పట్టణంలో ఇంటి ముందు ఆడుకుంటున్న మైనర్ బాలికపై ముగ్గురు యువకులు సామూహిక అత్యాచారం చేశారు. రెండు రోజుల క్రితం జరిగిన ఈ ఘటన గురించి బాలిక సోమవారం రాత్రి తన తల్లికి వివరించింది. పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీను తెలిపారు. అత్యాచారం చేసిన ముగ్గురు యువకులు.. బాలిక ఉంటున్న కాలనీకి చెందినవారుగా గుర్తించినట్లు చెప్పారు. బాలికను వైద్య పరీక్షలకు పంపినట్లు సీఐ తెలిపారు.

# డిసెంబర్‌లో మిగిలిన వారికీ రుణమాఫీ

### దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇళ్లు

### పత్తి తూకంలో మోసం చేస్తే తోక కట్ చేస్తాం

### మంత్రిపొంగులేటి సుధాకర్ రెడ్డి వెల్లడి



**ఖమ్మం, (క్రైమ్ మిర్రర్):** అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. మిగిలిన రైతులకు కూడా ఇది వర్తిస్తుందని అన్నారు. ఎవరైనా తమకు రుణమాఫీ జరగకుంటే అధికారులతో సంప్రదించాలని అన్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడారు. డిసెంబర్‌లోపే రూ.13 వేల కోట్ల రుణమాఫీ అమలు చేస్తాం అని అన్నారు. అర్హత ఉన్న పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను దీపావళి కానుకగా ఇవ్వబోతున్నాం. నాడు రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు ఎలా ఇళ్లు కట్టించారో ఇప్పుడూ అలాగే ఇస్తాం అని హామీ ఇచ్చారు. రైతులు తీసుకొచ్చిన పత్తిలో కోత విధిస్తే సహించేది లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వేబ్రిడ్జి కాటాలో తేడా వస్తే మిల్లు సీజ్ చేయిస్తామని హెచ్చరించారు. ఈ సంవత్సరం అధిక వర్షాలతో రైతులు పత్తి పంట నష్టపోయారు. అయితే రైతులకు నష్టం రాకుండా తొమ్మిది సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని మంత్రితెలిపారు. ఇది రైతు పక్షపాత ప్రభుత్వం. వారికి ఎక్కడా ఇబ్బంది కలగకూడదని విప్లవాత్మక మార్పులు చేశాం. ఇప్పటికే రూ.18వేల కోట్ల రుణమాఫీ చేశాం. రుణమాఫీపై ప్రతిపక్షాలు కారుకూతలు కూస్తున్నాయి. సన్నరకం వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పాం.. ఇవ్వబోతున్నాం. ధాన్యంలో తేమ శాతం కోసం ఎండబెట్టుకుని తీసుకెళ్లాలి. సీసీఐ నిబంధనల ప్రకారం రైతులు పత్తిని తీసుకురావాలి. కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలి. రైతులు ఫిర్యాదు చేస్తే అధికారులపై చర్యలు తీసుకుంటాం. అన్నదాతలకు ఎక్కడా నష్టం కలగకుండా చూడాలి. వారి అవసరాలు, కష్టాలు తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పొంగులేటి అన్నారు.

## విద్యుత్ భారం పడకుండా కాపాడారు

### ఈఆర్సీకి కెటిఆర్ కృతజ్ఞతలు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనను విద్యుత్ నియంత్రణ మండలి ఈఆర్సీ తిరస్కరించినందుకు రాష్ట్రవ్యాప్తంగా సంబురాలు జరపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్ర ప్రజలపై రూ.18500 కోట్ల భారం పడకుండా ఆపినందుకు విజయ సూచికగా ఈ సంబురాలు నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలోని జిల్లా కేంద్రాలు, నియోజకవర్గాల్లో సంబరాలు జరపాలని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పది నెలల కాలంలోనే 18500 కోట్ల విద్యుత్ ఛార్జీల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు చేసిందని కేటీఆర్ అన్నారు. ప్రజలపై విద్యుత్ భారం మోపడాన్ని ప్రధాన ప్రతిపక్షంగా వ్యతిరేకించామని తెలిపారు. పబ్లిక్ హియరింగ్‌లో పాల్గొని దీనిపై ఈఆర్సీపి ఒప్పించలిగామని చెప్పారు. ప్రధాన ప్రతిపక్షంగా తమ వాదనలోని సహేతుకత, న్యాయాన్నిను ఈఆర్సీ గుర్తించి విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనను తిరస్కరించిందని అన్నారు. విద్యుత్ పెంపు ప్రతిపాదనలను తిరస్కరించి నందుకు ఈఆర్సీ చైర్మన్ శ్రీ రంగారావు, సభ్యులు మనోహర్ రాజు, కృష్ణయ్యకు తెలంగాణ ప్రజల తరపున బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. విద్యుత్ చార్జీల పేరిట రూ. 18,500 కోట్ల అదనపు భారం ప్రజలపై మోపడాన్ని హైదరాబాద్, నిజామాబాద్, సిరిసిల్లలో నిర్వహించిన మూడు బహిరంగ విచారణలలో తాము తీవ్రంగా వ్యతిరేకించామని కేటీఆర్ తెలిపారు. ఇది తెలంగాణ ప్రజల విజయం అని కేటీఆర్ పేర్కొన్నారు.

## పాతబస్తీ బాణాసంచా పేలుడులో ఇద్దరు మృతి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నగరంలో వరుస అగ్ని ప్రమాదాలు భయాందోళనకు గురిచేస్తున్నాయి. గతరాత్రి పాత బస్తీ లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. టపాసులు నిల్వ ఉంచిన ఇంట్లో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరు మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన ప్రదేశానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఉషారాణి, మోహన్ లాల్ దంపతులు గత కొంత కాలంగా బాణాసంచా దుకాణం నిర్వహిస్తున్నారు. దీపావళి సందర్భంగా ముందుగానే టాపాసులు తీసుకువచ్చి ఇంట్లో నిలువ ఉంచు కున్నారు. రాత్రి ఇంట్లో వంట చేస్తుండగా నిప్పురవ్వలు ఎగిరి టపాసుల్లో పడడంతో మంటలు అంటుకున్నట్లు సమాచారం. ఒక్కసారిగా మంటలు పెరిగి ఇంట్లో ఉన్న బాణా సంచా మొత్తం పేలిపోయింది. ఈ పేలుడు దాటికి ఉషారాణి, మోహన్ లాల్ దంపతులు వారి కుమార్తె తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స పొందుతూ దంపతులు మరణించారు. వారి కుమార్తె చికిత్స పొందుతోంది. బాణా సంచా ఇంట్లో నిలువ ఉంచవద్దని పోలీసులు చెబుతూనే ఉన్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## కాంగ్రెస్ తీసుకుని వచ్చిన మార్పు ఇదే

### గణనీయంగా తగ్గిన కంపెనీల రిజిస్ట్రేషన్లు

### ఎక్స్ వేదికగా హరీష్ రావు విసుర్లు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పాలనలో కొత్త కంపెనీల రిజిస్ట్రేషన్లు గణనీయంగా తగ్గిపోయాయంటూ మాజీ మంత్రి హరీష్ రావు ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు క్రమంగా తగ్గుతున్నాయని, తెలంగాణ ఆర్థిక అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారిందంటూ వ్యాఖ్యలు చేశారు. కేంద్ర కార్పొరేట్ వ్యవహార మంత్రిత్వ శాఖ నివేదికను కోట్ చేస్తూ మాజీ మంత్రి హరీష్ రావు ఎక్స్‌లో పోస్టు చేశారు. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజా నివేదిక ప్రకారం 2023-24 తో పోలిస్తే 2024-25 జూలై నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో కొత్త కంపెనీల రిజిస్ట్రేషన్లు తెలంగాణలో గణనీయంగా తగ్గినట్టు వెల్లడించిందని తెలిపారు. ఈ తగ్గుదల రాష్ట్ర మూలధన పెట్టుబడులపై ప్రభావం చూపిస్తూ, ఉద్యోగ అవకాశాలు తగ్గడం, తద్వారా ప్రత్యక్ష, పరోక్ష పన్నుల వసూళ్లు క్షీణించిందని తెలిపిందన్నారు. ఇది తెలంగాణ ఆర్థిక అభివృద్ధికి గొడ్డలి పెట్టు అంటూ ఆయన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్టార్టప్ తెలంగాణ వంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నట్టు చెప్పు కుంటుందని... కానీ వాస్తవాలకు భిన్నంగా పరిస్థితులు ఉన్నాయన్నారు. కొత్త కంపెనీల సంఖ్య పడిపోవడం, లక్ష్యాన్ని చేరుకోకపోవడం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల తెలంగాణలో ఉద్యోగ ఉపాధి అవకాశాలను కోల్పోవడమే కాక ఆర్థిక అభివృద్ధి ప్రశ్నార్థకంగా మారిందని చెప్పుకొచ్చారు. ఇదీ... తెలంగాణలో కాంగ్రెస్ తెచ్చిన అసలైన మార్పు అంటూ హరీష్ రావు పోస్టు చేశారు.

# డ్రగ్స్ విక్రయిస్తూ.. పట్టుబడ్డ బిటెక్ విద్యార్థి

### పక్కా సమాచారంతో పోలీసుల పట్టివేత

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** భాగ్యనగరాన్ని డ్రగ్స్ మహమ్మారి వీడటం లేదు. నిత్యం ఎక్కడో ఒక చోట డ్రగ్స్ పట్టుబడుతూనే ఉంది. ఎక్కువ మొత్తంలో డబ్బులు సంపాదించాలనే దురాలోచనతో యువత చెడు మార్గాలను ఎంచుకుంటోంది. చివరకు పోలీసులకు చిక్కి కటకటాలపాలైన పరిస్థితి ఏర్పడుతుంది. ఉన్నత చదువులు చదువుకుని, మంచి ఉద్యోగం సంపాదించి స్థిరపడాల్సిన కొంతమంది యువత చెడుమార్గాలను ఎంచుకుని జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. ఇటీవలే హైదరాబాద్‌లో భారీ డ్రగ్స్ పట్టుబడి మూడు రోజులు కూడా గడువకముందే మరోసారి డ్రగ్స్ పట్టుబడింది. పక్కా సమాచారంతో థియేటర్ వద్ద డ్రగ్స్‌ను పోలీసులు పట్టుకున్నారు. అయితే డ్రగ్స్‌ను విక్రయిస్తూ బీటెక్ విద్యార్థి పట్టుబడ్డారు.. వనస్థలిపురంలో సుష్మ థియేటర్ వద్ద డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం వెళ్లింది. పక్కా సమాచారంతో థియేటర్‌కు వద్దకు వెళ్లిన హయత్‌నగర్ ఎక్సైజ్ పోలీసులు.. తనిఖీ చేయగా డ్రగ్స్ విక్రయిస్తూ బీటెక్ విద్యార్థి జాన్ పట్టుబడ్డాడు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న జాన్ నుంచి 7 గ్రాముల ఎండీఎమ్‌ఏ డ్రగ్స్‌ను గుర్తించిన పోలీసులు దాన్ని స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్‌తో పాటు విద్యార్థి సెల్‌ఫోన్‌ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గ్రాము డ్రగ్‌ను రూ. 2500కు తీసుకొచ్చి రూ.5000 చొప్పున అమ్మకాలు చేస్తున్నాడని పోలీసుల విచారణలో వెల్లడైంది. నిందితుడు నెల్లూరు జిల్లా వాసిగా గుర్తించారు. విద్యార్థి ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నాడు. కాగా.. ఇటీవల హైదరాబాద్‌లో పెద్ద మొత్తంలో డ్రగ్స్ పట్టుబడిన విషయం తెలిసిందే. లోకల్ పోలీసులతో కలిసి హెచ్ న్యూ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి భారీగా డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇంటర్నేషనల్ డ్రగ్ ఫెడ్లర్‌తో పాటు అంతర్రాష్ట్ర డ్రగ్ ఫెడ్లర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హుమయూన్‌నగర్, హెచ్ న్యూ పోలీసుల జాయింట్ ఆపరేషన్‌లో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. విదేశీ డ్రగ్ పెడ్లర్ నుంచి 50 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అలాగే కంచన్‌బాగ్ పోలీసులకు మరో అంతర్రాష్ట్ర డ్రగ్ ఫెడ్లర్ చిక్కాడు. అతని వద్ద నుంచి 80 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 25 లక్షల విలువ చేసే డ్రగ్స్‌ను హైదరాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## ఎడిటోరియల్



తల్లి, చెల్లిపై కేసులేయడంతో వైకాపా అధ్యక్షుడు జగన్ పాతాళంలో కూరుకు పోయారని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. ఆయన చేయి పట్టుకున్నోళ్లంతా పాతాళంలోకే అని ఎద్దేవా చేశారు. ఆస్తుల వివాదం కాదు.. ఇది రాజకీయ ఆత్మహత్యే అని పేర్కొన్నారు. చివరికి జగన్ తన సొంత తల్లి, చెల్లిని కూడా మోసం చేశారన్నారు. షర్మిలకు ఇచ్చిన రూ.200 కోట్లు ఆయనకు ఎక్కడివని ప్రశ్నించారు. రూ.200 కోట్లు ఇచ్చానని పేర్కొన్నా.. ఐటీ, ఈడీ ఎందుకు స్పందించట్లేదన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్‌సీఎల్‌టీలో తల్లిపై, చెల్లిపై కేసులేయడం ద్వారా జగన్ పూర్తిగా పాతాళానికి కూరుకుపోయారన్నారు. ..ఒక ఆర్థిక నేరస్థుడు 11 ఏళ్లుగా బెయిల్‌పై ఉండటమేంటి? ఇప్పటికే అనేక మంది వైకాపాను వీడుతున్నారు. భవిష్యత్తులో జగన్ మళ్లీ అధికారంలోకి వస్తారనుకోవడం పగటి కలే. ఇవాళ కాకపోతే రేపైనా జగన్ జైలుకెళ్లడం ఖాయం. పాత కేసులకు తోడు కొత్త కేసులు ఆయనపై సిద్ధంగా ఉన్నాయని యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. రాజకీయాల్లో హత్యలు ఉండవని.. ఆత్మహత్యలే ఉంటాయనడానికి జగన్మోహన్ రెడ్డి రాజకీయ జీవితమే తాజా ఉదాహరణ అని యనమల రామకృష్ణుడు అన్నారు. అందులో నుంచి అతన్ని బయటకు తీయడం దేవుడెరుగు, జగన్ చేయి పట్టుకున్నోళ్లంతా పాతాళంలోకే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇది ఆస్తుల వివాదం కాదని.. ఇది రాజకీయ ఆత్మహత్యే అని.. చివరికి జగన్ తన సొంత తల్లిని, చెల్లిని కూడా మోసం చేశారంటూ మండిపడ్డారు. వాళ్ల కుటుంబ తగాదాలు వాళ్లే రోడ్డుకీడ్చుకుని ఆ బురద మీడియాపైకి నెట్టడం హాస్యాస్పద మన్నారు. షర్మిలకిచ్చిన రూ.200 కోట్లు జగన్‌కు ఎక్కడివని ప్రశ్నించారు. 10 ఏళ్లలో రూ.

# జగన్ చేయి పట్టుకున్నోళ్లంతా పాతాళానికే

### షర్మిలకు ఇచ్చిన 200కోట్లపై ఇడి ఎందుకు స్పందించదు

### 11 ఏళ్లుగా ఆర్థిక నేరస్థుడు బెయిల్‌పై ఉండడమేమిటి

### మాజీమంత్రి, టిడిపి నేత యనమల సూటి ప్రశ్న

200 కోట్లు ఇచ్చానని జగన్ పేర్కొన్నా ఇప్పటికీ ఐటీ, ఈడీ ఎందుకు స్పందించడంలేదని అడిగారు. గత నాలుగైదు రోజులుగా పుంఖానుపుంఖాలుగా జగన్ అక్రమాస్తుల రగడ మీడియాలోనే కాదు, పబ్లిక్‌గా జరుగుతుంటే ప్రభుత్వాలు, న్యాయస్థానాలు, దర్యాప్తు సంస్థల్లో కదలికలేవి అని నిలదీశారు. క్విడ్ ప్రో కో 1.0, క్విడ్ ప్రో కో 2.0 ప్రో కో కేసులన్నీ ఇప్పటికైనా ఒక కొలిక్కి తేవాలని.. ఒక ఆర్థిక నేరస్తుడు 11 ఏళ్లుగా బెయిల్‌పై ఉండటమేమిటని అన్నారు. 136 డిశ్చార్జి పిటిషన్లు వేసి తనపై కేసుల విచారణను ముందుకు సాగకుండా ఆర్థిక ఉగ్రవాది ఇలా న్యాయవ్యవస్థకే కొరుకుడు పడని కొయ్యగా మారితే, దర్యాప్తు సంస్థలకే పెను సవాళ్లు విసురుతుంటే భారత రాజ్యాంగం ఉనికికే ప్రమాదమన్నారు. భారత శిక్షాస్మృతికే అవమానమన్నారు. కుటుంబ యుద్ధం - అక్రమాస్తుల కోసం సిగపట్లు - జగన్ పొలిటికల్ సూసైడ్ అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే అనేక మంది వైసీపీని వీడుతున్నారని.. సురక్షిత ఆశ్రయం కోసం వేరే పార్టీల్లో చేరుతున్నారని అన్నారు. ఇక భవిష్యత్తులో జగన్ మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తారనుకోవడం పగటికలే అని.. అందుకే ఎవరికి వారు దీపం ఉండగానే ఇల్లు చక్కపెట్టుకోవాలన్న ఆరాటంతో ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్‌గా పోటీబడి వైసీపీ నుంచి దూకేస్తున్నారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సగం మునిగిపోయిన నావ, పూర్తిగా మునిగిపోకముందే అందరూ దూకేయడం బెటర్ అని ఉచిత సలహా ఇచ్చారు. ఇవాళ కాకపోతే రేపైనా జగన్ జైలుకెళ్లడం ఖాయమని.. పాత కేసులకు తోడు కొత్త కేసులు అనేకం ఆయన్ని మింగేయడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో జగన్‌తో ఉంటే అది ఆత్మహత్యాసదృశ్యమే అంటూ వ్యాఖ్యలు చేశారు. కొడుకుగా తల్లిదండ్రులను మోసం చేశాడు. అన్నగా చె÷-లలెల్లకు మోసం చేశాడు. పార్టీ పెట్టి నాయకులను, కార్యకర్తలను మోసం చేశాడు. అధికారం చేపట్టి అన్నివర్గాల ప్రజలను మోసం చేశాడని అంటూ మండిపడ్డారు. అవినాష్ రెడ్డిని కాపాడటం కోసం సొంత చిన్నాన్న కుటుంబాన్నే మోసం చేశారన్నారు. చిన్నాన్నను కిరాతకంగా హత్య చేసిన హంతకులకు రక్షణ కల్పించడమే కాదని.. ఆ పాపంలో తానూ భాగస్వామి అయ్యారన్నారు. చిన్నమ్మ సౌభాగ్యమ్మ, చెల్లి సునీత ఉసురు పోసుకున్నారని.. వాళ్ల కన్నీళ్లే వైసీపీకి శాపాలయ్యాయన్నారు. ఇప్పుడు ఏకంగా తల్లిని, చెల్లిని ఏడిపిస్తున్నాని.. సీఎంగా గత ఐదేళ్లలో 8 లక్షల కోట్ల అవినీతి కుంభకోణాలు చేశారంటూ యనమల రామకృష్ణుడు ఆరోపణలు గుప్పించారు.

# డిజిటల్ అరెస్టులు ..పారాహుషార్..!

డిజిటల్ అరెస్ట్..ఇప్పుడీ భయం ప్రపంచాన్ని వణికిస్తోంది. కరోనాను మించి భూతంలా వెన్నాడుతోంది. అనేకులు మోసపోతున్నారు. బెదరించి..బ్లాక్ మెయిల్ చేయడం ద్వారా ఖాతాలను కొల్లగొట్టేస్తున్నారు. ఇలాంటి ఫేక కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. మోసం చేస్తున్నాడని గుర్తించి పోలీసులను అప్రమత్తం చేయాలి. ఓ రకంగగా ఇలాంటి కాల్స్ వస్తే తిరస్కరించడమే మేలు. డిజిటల్ అరెస్టల క్రమంలో భారత్ అప్రమత్తం అయ్యింది. బాధితులు హేతుబద్ధంగా ఆలోచించే వ్యవధి ఇవ్వరాదనే సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టు, తక్షణం స్పందించకపోతే చట్టపరమైన చర్యలు వంటి మాటలతో భయపెట్టాలని చూస్తున్నారు. దేశీయంగా ప్రభుత్వ ఏజెన్సీలు అధికారిక లావాదేవీలకు వాట్సప్ లేదా స్కైప్ వంటి వేదికలను ఉపయో గించవు. ఎవరైనా ఫోన్‌కాల్ లేదా ఈమెయిల్ ద్వారా సంప్రదించి.. మీ చట్టవ్యతిరేక కార్యకలాపాలపై దర్యాప్తు చేస్తున్నామని చెబితే బెంబేలు పడిపోకుండా అవతలి వ్యక్తులతో మాట్లాడి వారి గుర్తింపును ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. మోసగాళ్లు మిమ్మల్ని మభ్యపెట్టి బ్యాంకు ఖాతాల నుంచి పెద్ద మొత్తంలో డబ్బు బదిలీ చేయాలని ఒత్తిడి తెస్తారు. ఇటువంటి సందర్భాల్లో బలహీనతను ఆసరాగా చేసుకొని పెట్టుబడి కుంభకోణాలు, ఫేక్ ఆన్‌లైన్ స్టోర్లతో క్యాష్ ఆన్ డెలివరీ మోసాలు కూడా పెరుగుతున్నాయి. పొరపాటున మన ఖాతాకు పంపిన డబ్బు వెనక్కు ఇవ్వాలని కోరడం.. ఓటీపీలు అడగటం.. డ్రగ్స్ పార్శిళ్లు వచ్చాయనే బెదిరింపులు, తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వజూపటం కంబోడియా కేంద్రంగా ఈ ముఠాలు రెచ్చిపోతున్నాయని వెల్లడించింది. ఇప్పటివరకు మొత్తంగా బాధితులు దాదాపు రూ.1,776 కోట్లు నష్టపోయారని గణాంకాలు చెబుతున్నాయి. ఇలాంటిమోసపూరిత కాల్స్..బెదిరింపులపై ఎప్పటికప్పుడు అప్రమత్తం కావాలి. ప్రజలు ఒక్క క్షణం ఆలోచించి అడుగువేస్తే డిజిటల్




మన భయం వారి పని సులువు చేస్తున్నదనే విషయాన్ని గుర్తించాలి. చట్టబద్ధమైన ఏజెన్సీలు ఏవీ తక్షణం డబ్బు పంపాలని ఒత్తిడి తీసుకురావు. సైబర్ నేరాలకు స్పందించే ముందు ఒక క్షణం ప్రశాంతంగా ఆలోచించాలి. తెలియని నంబర్లకు ఫోను ద్వారా, వీడియోకాల్స్ ద్వారా వ్యక్తిగత సమాచారం, ఆర్థికపరమైన వివరాలు ఇవ్వరాదు. పెరుగుతున్న సైబర్ నేరాల నుంచి రక్షించుకోవాలంటే మరింత జాగ్రత్తగా, ఎప్పటికప్పుడు ఇటువంటి పరిణామాలు తెలుసుకొంటూ ఉండటం అవసరం. ఒక్కోసారి చట్టబద్ధమైన సంస్థల లోగోలు కూడా మోసగాళ్లు వాడుతుంటారు. లాటరీ తగిలిందనే సందేశాలు వచ్చినపుడు గుడ్డిగా నమ్మడం, దురాశకు పోవడం చేస్తే సులువుగా దోచేస్తారు. వైద్య చికిత్సల కోసమని, ఫేక్ ఛారిటీ అప్పీళ్లతో భావోద్వేగాలను బలహీనతగా వాడుకునే కుంభకోణాలు, చట్టబద్ధమైన హైరింగ్ పోర్టల్స్ లేదా సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఉపాధి పోస్టులు పెట్టి నిరుద్యోగులను మోసగించే వైనాలు కూడా ఉంటున్నాయి. వినియోగదారులకు సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం ఆసరాగా చేసుకొని వైరస్ గురించి హెచ్చరించడం ద్వారా రహస్యంగా కంప్యూటర్‌ను యాక్సెస్ చేసి సున్నితమైన వ్యక్తిగత సమాచారం అపహరిస్తారు. త్వరగా డబ్బు సంపాదించాలనే వంటి ఎత్తుగడల్లో సైబర్ నేరగాళ్లు నైపుణ్యం సాధించారు. దేశంలో ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో దజనుకు పైగా సూచనలతో ప్రజలను అప్రమత్తం చేస్తూ సీఈఆర్‌టీ-ఐఎన్' కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం ఆఫ్ ఇండియా అత్యవసర పబ్లిక్ అడ్వయిజరీని జారీ చేసింది. భారత సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ విడుదల చేసిన మార్గదర్శకాల్లో పేర్కొంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం 'మన్ కీ బాత్'లో సైబర్ నేరాల గురించి ప్రజలను హెచ్చరించారు. అసలు 'డిజిటల్ అరెస్టు' అన్నదే పెద్ద ఆన్‌లైన్ కుంభకోణమని సీఈఆర్‌టీ-ఐఎన్ తెలిపింది. నిజానికి వారు ప్రదర్శించే ఒత్తిడి వ్యూహాలకు లొంగరాదని సీఈఆర్‌టీ-ఐఎన్ తన అడ్వయిజరీలో ప్రజలను కోరింది.'డిజిటల్ అరెస్టు'ల పేరిట ఆన్‌లైన్‌లో జరుగుతున్న మోసాలను ప్రధాని మోదీ ఏకంగా మన్‌కీబాత్‌లో ప్రస్తావించి.. అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించడంతో అందరి దృష్టి వీటిపై పడింది. ఇటీవల వీటికి సంబంధించిన కీలక సమాచారాన్ని కేంద్ర హోం మంత్రిత్వశాఖ వెల్లడించింది. దేశంలో చోటుచేసుకొంటున్న డిజిటల్ అరెస్టులు, ట్రేడింగ్, రొమాన్స్ స్కామ్‌లు, ఇన్వెస్ట్‌మెంట్ మోసాల్లో దాదాపు 46శాతం మూడు దేశాల నుంచే జరుగుతున్నట్లు గుర్తించారు. వాటిల్లో పొరుగున్న మయన్మార్, లావోస్, అరెస్టుల మోసం నుంచి రక్షణ పొందవచ్చు. నిజానికి డిజిటల్ మోసాలపై ఆందోళన చెందవద్దు. అప్రమత్తతతో ఉంటే చాలని గుర్తించాలి. నిజానికి మోసగాళ్లు ప్రజల వ్యక్తిగత వివరాలు సేకరించి, ఆ తర్వాత భయపెడతారు. మనకే ఆశ్చర్యం కలిగించేలా మీ సమాచారాన్ని సేకరిస్తారు. ఆ తర్వాత తమ ఆహార్యంతో ప్రభుత్వ కార్యాలయంలో ఉన్నామనే భ్రమ కల్పిస్తారు. వారెంతగా మిమ్మల్ని భయపెడతారంటే.. మనకుకు ఆలోచించుకునే సమయం కూడా ఇవ్వరు. ఇప్పటికిప్పుడు తాము చెప్పినట్లు చేయకపోతే అరెస్టు తప్పదని మానసిక ఒత్తిడి తెస్తారు. దీంతో కొందరు భయంతో కష్టార్జితం మొత్తాన్ని వారికి కట్టబెడుతున్నారు. అందుకే అప్రమత్తంగగా ఉండాలి. ఒకవేళ నేరగాళ్ల నుంచి ఫోన్‌కాల్స్ వస్తే బెదిరిపోవద్దు. వీలైతే స్క్రీన్‌షాట్ తీసి, కాల్‌ను రికార్డు చేయాలి. డిజిటల్ అరెస్టు అనేది మన చట్టాల్లో లేదు. అది ముమ్మాటికీ మోసం, వంచన, అబద్ధం. ఇలాంటి పనులు చేస్తున్నవారు సమాజానికి శత్రువులు అనే గుర్తించాలి. కాల్ చేసిన వారి గురించి అస్సుల పట్టించుకోవద్దు. ఎలాంటి బెదిరింపులు, ప్రలోభాలకు లొంగగవద్ద. సాధ్యమైనంత వరకు కాల్స్ కట్ చేయాలి. బెదిరింపులకు పాల్పడే వారిని గుర్తించి ఫిర్యాదు చేయాలి. అంతేగాకుండా మన తోటివారితో చర్చించాలి.

### స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి ధరలు

### ధన త్రయోదశికి ఆఫర్లు ప్రకటించి వ్యాపారులు

# దేశవ్యాప్తంగా దీపావళి పండగ శోభ

దేశవ్యాప్తంగా దీపావళి పండగ శోభ వచ్చేసింది. దీపావళి పండుగ సందర్భంగా లక్ష్మీ దేవిని ఆడ పడుచులు పూజిస్తారు. తమకు సిరి, సంపదలు కలుగజేయాలని కోరతారు. అన్నింటికి మంచి ధన త్రయోదశి రోజు బంగారం కొనాలన్న కోరిక ఉంది. ధన త్రయోదశికి వ్యాపారులు ఆఫర్లు ప్రకటించారు. పండగ సమయంలో బంగారం, వెండి కొనడం కామన్. పసిడి ప్రియులకు బంగారం లాంటి వార్త. బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. తెలుగు రాష్ట్రాల్లోనే.దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం వెండి ధరలు ఎలా కొంచెం తగ్గాయి. అయితే పెరిగినప్పుడు వేలల్లో పెరగడం, తగ్గినప్పుడు మా÷-తరం వందల్లో తగ్గడం మార్కెట్ పరిస్థితికి అద్దం పడుతోంది. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం, ద్రవ్యోల్బణం, రూపాయితో డాలర్ మారకం విలువ ఆధారంగా బంగారం ధరలో మార్పు జరుగుతుంటుంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.73, 590గా ఉంది. విజయవాడ, విశాఖపట్టణం లో కూడా ఇదేవిధంగా ఉంది. 22 క్యారెట్ల మేలిమి బంగారం ధర రూ.80,280గా ఉంది. విజయవాడ విశాఖపట్టణంలో కూడా ఇదేవిధంగా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,590గా ఉంది. కోల్ కతాలో రూ.73,590గా ఉంది. ఢిల్లీలో రూ.73,740గా ఉంది. చెన్నైలో రూ.73,590గా ఉంది. ముంబై, కోల్ కతా, చెన్నైలో మేలిమి బంగారం ధర రూ.80,280గా ఉంది. ఢిల్లీలో కాస్త ఎక్కువగా ఉంది. రూ.80,430గా ఉంది. వెండి ధర కూడా పెరిగింది. కిలో వెండిపై రూ.100 పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,06,900గా ఉంది. చెన్నై, కేరళ, విజయవాడ, విశాఖపట్టణంలో ఇలానే ఉంది. ముంబై, ఢిల్లీ, కోల్ కతా, పుణెళిలో కిలో వెండి ధర రూ.97,900గా ఉంది. బెంగళూరులో కిలో వెండి ధర రూ. 96 వేల 900గా ఉంది. ఇకపోతే ధన త్రయోదశి 2024 వచ్చేసింది. హిందువులకు ముఖ్యమైన పర్వదినాల్లో ఒకటైన ఈ పండగ అక్టోబర్ 29న మంగళవారం జరగనుంది. పవిత్రమైన ఈ రోజున బంగారాన్ని కొనుగోలు చేస్తే ఏడాదంతా శుభం జరుగుతుందని, ఆరోగ్యం, సిరిసంపదలు నిండుతాయని హిందువులు విశ్వసిస్తుంటారు. ప్రత్యేకమైన ఈ రోజున ధన్వంతరీ, లక్ష్మీ దేవి, వినాయకుడు, కుబేర దేవతలను పూజిస్తుంటారు. బంగారం, వెండి, రాగి వంటి విలువైన లోహాలు కొనుగోలు చేసి దేవుళ్లను పూజిస్తారు. ముఖ్యంగా బంగారం, వెండి లక్ష్మీదేవికి బాగా ప్రీతికరమైనవి కావడంతో వీటిని కొనుగోలు చేస్తారు. అయితే ధన త్రయోదశి సందర్భంగా బంగారం కొనే విషయంలో కస్టమర్లు అజాగ్రత్తగా ఉండకూడదు. బంగారం స్వచ్ఛతను క్షుణ్ణంగా తనిఖీ చేసుకున్నాకే కొనుగోలు చేయాలి. కొంతమంది వ్యాపారులు తక్కువ స్వచ్ఛత కలిగిన బంగారాన్ని విక్రయించడానికి ప్రయత్నించే అవకాశాలు ఉంటాయి. కాబట్టి ఎలాంటి మోసాలకు తావివ్వకుండా మీకు మీరే స్వచ్ఛతను పరిశీలించు




కోవడం చాలా ఉత్తమం. అందుకు సులభమైన ఐదు మార్గాలు ఉన్నాయి. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (ఃఎ÷ూ) హాల్‌మార్క్ బంగారం నాణ్యత పరిశీలనలో అత్యంత విశ్వసనీయమైనది. బంగారం స్వచ్ఛతను ఈ మార్క్ నిర్ధారిస్తుంది. హాల్‌మార్క్‌లో క్యారెట్లలో స్వచ్ఛత, స్వర్ణకారుడి గుర్తింపు వంటి సమాచారం ఉంటుంది.

హాల్‌మార్క్ ఉన్న బంగారు ఆభరణాల ప్రతి ముక్కకు ఒక ప్రత్యేకమైన హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్ ఉంటుంది. గోల్డ్ ప్రామాణికతను నిర్ధారించడంలో ఈ నంబర్ సహాయపడుతుంది. బిస్ కేర్ యాప్‌ని ఉపయోగించి ఈ నంబర్‌ను ధ్రువీకరించుకోవచ్చు. ఆభరణాల స్వచ్ఛత, రిజిస్ట్రేషన్, హాల్‌మార్కింగ్ సెంటర్ వంటి సమాచారాన్ని మీరే స్వయంగా తెలుసుకోవచ్చు. బంగారం కొనాలనుకునే వారు యాప్ స్టోర్‌లో బీఐఎస్ కేర్ యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా హెచ్‌యూఐడీని గుర్తించవచ్చు. తద్వారా మీరు కొంటున్న బంగారం నిజమైనదా కాదా అని మీరే నిర్ధారించుకోవచ్చు. ఇందులో స్వర్ణకారుడి వివరాలతో పాటు హాల్‌మార్కింగ్ సెంటర్‌కు సంబంధించిన సమాచారం కూడా ఉంటుంది. బంగారు ఆభరణాలు వివిధ రకాల స్వచ్ఛత స్థాయిలలో ఉంటాయి. నాణ్యతను తరచుగా క్యారెట్‌లలో కొలుస్తారు. సాధారణంగా ధన త్రయోదశి సమయంలో 22 క్యారట్ల బంగారాన్ని ఎక్కువగా కొంటుంటారు. అయితే 24 క్యారెట్ల బంగారం ఎక్కువ నాణ్యత కలిగివుంటుంది. బంగారం నాణ్యతను అక్కడికక్కడే వేగంగా గుర్తించేందుకు అయస్కాంతాన్ని ఉపయోగించవచ్చు. నిజమైన బంగారం అయస్కాంతానికి అతుక్కోదు. ఒకవేళ అతుక్కున్నా అటు ఇటు కదలాడినా అది స్వచ్ఛమైనది కాదని అనుమానించవచ్చు. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే బంగారు బరువు, క్యారెట్, హాల్‌మార్క్ ధృవీకరణతో కూడిన పూర్తి బిల్లును నగల వ్యాపారి నుంచి తీసుకోవాలి. భవిష్యత్తులో అమ్మకాలు లేదా విక్రయాల విషయంలో ఈ బిల్లు ఉపయోగపడుతుంది.

# తెలంగాణ ఉద్యమ నాయకునికి మార్కెట్ కమిటీ దక్కడం హర్షనీయం

## పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్


క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: తెలంగాణ ఉద్యమ నాయకుడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు గారికి మార్కెట్ కమిటీ దక్కడం హర్షించదగ్గ విషయమని పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ సూచించారు.మంగళవారం మార్కెట్ కమిటీ చైర్మన్గా ఎన్నికైన ఆంజనేయులు ను తన అనుచరులతో కలిసి మర్యాదపూర్వకంగా శాలువతో సన్మానించి వారికి హృదయపూర్వక హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దలు గురువులు కులక్చర్ల గ్రామనివాసి రిటైర్డ్ ఉపాధ్యాయులు పరంధాములు, ఈటీవీ జర్నలిస్ట్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కుమ్మరి స్వామి, బాలు, శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్‌లో కష్టపడే వారికి తగిన గుర్తింపు: రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

గండిపేట్(క్రైం మిర్రర్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు యువత ఆకర్షితులవుతున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీరు ఓల్డ్ విలేజ్‌కు చెందిన సీనియర్ నాయకులు, కార్పొరేటర్ సాగర్‌గౌడ్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మైలార్‌దేవ్‌పల్లిలోని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ నివాసంలో పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోని వాటి పరిష్కారానికి ప్రతి నాయకుడు, కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేలా పాటుపడాలన్నారు. కాంగ్రెస్‌లో పని చేసే వారికి తప్పక గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గంగని రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేదలకు ఒక వరం లాంటిది

## వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకము పేద ప్రజలకు ఒక వరం లాంటిదని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి సూచించారు. వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం ఆవరణంలో మండల రెవెన్యూ అధికారి ప్రభులు ఆధ్వర్యంలో మంగళవారం 47 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 4,7,05,452/-రూపాయల విలువగల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చౌడపూర్ మండల అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్, కుల్కచర్ల పిఎసిఎస్ చైర్మన్ కనకమగులయ్య, వైస్ చైర్మన్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా నాయకులు శివరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ కుల్కచర్ల మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ చౌడపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం, చాకల్ పల్లి మాజీ సర్పంచ్ శేఖర్, చౌడపూర్ మాజీ ఎంపీటీసీ చెవ్వ యాదయ్య, మల్కాపూర్ గోపాల్ నాయక్, చౌడపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తొంబ.చెన్నయ్య,కృష్ణయ్య, రమేష్,నర్సింలు,మణికంఠ, శరత్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే సర్వేలో అధికారులు, సిబ్బందికి శిక్షణ



గండిపేట్(క్రైం మిర్రర్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సోషియో ఎకనామిక్, ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్, పొలిటికల్గా అండ్ కాస్ట్ సర్వే వచ్చే నెల నుంచి ప్రారంభం కానుందని రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్ వెల్లడించారు. చేపట్టబోయే సర్వేపై ఇప్పటికే అధికారులు, సిబ్బందికి శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేసి కుటుంబం యొక్క వ్యక్తిగత, ఉపాధి తదితర వివరాలు సేకరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేపట్టే వెల్ఫేర్ స్కీమ్స్‌లలో ఇంకా మెరుగైన పథకాలు తీసుకురావడానికి దోహదం పడేందుకు కృషి చేస్తుందన్నారు. ఎన్యూమిలెటర్లతో పాటు సూపర్‌వైజర్లను పెట్టి సర్వేను పకడ్బందీగా చేపట్టడం జరుగుతుందన్నారు. 20%-%25 రోజుల్లో ఈ సర్వే పూర్తి చేసేందుకు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. సూపర్‌వైజర్ క్యాటగిరిలైన సిబ్బందికి ఫామ్ ఎలా నింపాలి, హౌజ్ లిస్టింగ్ ఎలా చేయాలి, ప్రతి ఇంటి నుంచి సేకరించాల్సిన వివరాల ప్రొఫామ్‌లను పూర్తి వివరింగా వివరించడం జరిగిందన్నారు. స్టాఫ్ అంతా కూడా ఇందులో పాల్గొని సర్వేను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# బుద్వేల్‌లో బీజేపీ నాయకులు కొరని భిక్షపతి, మూల శ్రీనివాస్‌గౌడ్‌ల సంతాప సభ

## హజరై శ్రద్ధాంజలి ఘటించిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

గండిపేట్(క్రైం మిర్రర్): భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కొరని భిక్షపతి, బీజేపీ జిల్లా కార్యవర్గ సభయలు మూల శ్రీనివాస్‌గౌడ్‌లు అనారోగ్యంతో మృతి చెందడం పార్టీకి తీరని లోటు అని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం బుద్వేల్‌లో కొరని భిక్షపతి, మూల శ్రీనివాస్‌గౌడ్‌ల సంతాపన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్, బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, బీజేపీ సిద్ధిపేట ఇన్‌చార్జీ అంజన్‌కుమార్, బీజేపీ జిల్లా కార్యదర్శి శ్రీధర్, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్‌యాదవ్, అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీతగౌరీశంకర్, నాయకులు బొక్క బాల్‌రెడ్డి, సత్యనారాయణముదిరాజ్, బాబురావు, విజయ్ కుమార్, రాజేష్‌గౌడ్, బాలకృష్ణ, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలని కోరిన ఎఫ్‌ఏసీఆర్‌డబ్ల్యుఏ సభ్యులు



గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజలు ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చునని నార్సింగి ట్రాఫిక్ ఏసీపీ కె.సత్యనారాయణ అన్నారు. మణికొండ మున్సిపాలిటీ ఆర్ కాలనీస్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్(ఎఫ్‌ఏసీఆర్‌డబ్ల్యుఏ) అధ్యక్షులు డాక్టర్ పి.అవినాష్ ఆధ్వర్యంలో మంగళవారం ఏసీపీ కె.సత్యనారాయణ, సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్సై రాజేష్‌గౌడ్‌లను కలిశారు. ఈ సందర్భంగా మణికొండ, పుప్పాలగూడలలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యపై వారికి వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ట్రాఫిక్ సమస్య అధికమవుతుందన్నారు. ప్రజలు ట్రాఫిక్‌లో చిచ్చుకోని నరకయాతన అనుభవిస్తున్నారన్నారు. ట్రాఫిక్ అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోని ప్రజలను ట్రాఫిక్ ఇబ్బందుల నుంచి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, బాబురావు, కృష్ణకుమార్, వంశీ, కె.మోహన్, ఈసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పండగలా బీజేపీ సభ్యత్వ నమోదు

## పార్టీలో సభ్యత్వం పొందటం గౌరవంగా భావిస్తున్నారు

## బీజేపీ మొయినాబాద్ మండలాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి

చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ మొయినాబాద్ మండలంలో పండగలా జరుగుతోందని మొయినాబాద్ మండలాధ్యక్షుడు మామిడి మధుసూదన్ రెడ్డి అన్నారు.మంగళవారం కనకమామిడి గ్రామంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మంచి స్పదన లభించిందన్నారు.అత్యధిక సభ్యత్వ నమోదుతో దేశంలో తిరుగులేని శక్తిగా బీజేపీ బీజం వేయబోతోందన్నారు.పార్టీని గ్రామస్థాయిలోనూ మరింత బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో అత్యధిగా విజయాలు సాధించి ఎదురులేని పార్టిగా నిలపెట్టేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని మధుసూదన్ రెడ్డి సూచించారు.కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మోర నర్సింహారెడ్డి,కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి,మండల సభ్యత్వం కో-ఇంచార్జ్ యాదయ్య,శ్రీనివాస్,ఎస్సి మోర్చా మండలాధ్యక్షుడు వెంకటేష్,కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు లక్ష్మీపతి యాదవ్,గ్రామ బూత్ అధ్యక్షుడు శ్రీధర్,వన్నాడ శివకుమార్,రవీందర్ రెడ్డి,మహేందర్ రెడ్డి,భీంచందర్ గౌడ్ తదితరులున్నారు.



# బాణాసంచా దుకాణాలలో నిబంధనలు పాటించాలి

## అగ్నిమాపక అధికారి శ్రీనివాస్.

భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 29 (క్రైమ్ మిర్రర్ ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం డివిజన్ పరిధిలోని దీపావళి పండుగను పురస్కరించుకొని భద్రాచలం డివిజన్ లో 34 బాణాసంచా తాత్కాలిక దుకాణాలకు అనుమతులు ఇచ్చినట్లు భద్రాచలం అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ వెల్లడించారు. భద్రాచలం రెవెన్యూ డివిజన్ లో భద్రాచలం 09, చర్ల 06, సారపాక 01 బూర్గంపాడు 02, మణుగూరు 14, అశ్వాపురం 01, మొండి కుంట 01. పినపాక 01 బాణసంచాల దుకాణాల దారులు అనుమతులు పొందినట్లు తెలిపారు. దీపావళి పండుగను పురస్కరించుకొని మొత్తం దుకాణాలు 34 బాణాసంచా దుకాణా లకు తాత్కాలిక అనుమతులు ఇచ్చామని, సారపాకలో 01 దుకాణానికి మాత్రం పర్మినెంట్ లైసెన్సు ఇచ్చామని తెలిపారు. ఈ సందర్భంగా అగ్ని మాపక అధికారి మాట్లాడుతూ లైసెన్స్ డ్ వారు తయారుచేసిన వారి వద్ద కొనుగోలు చేసిన టపాసులు మాత్రమే అమ్మాలని, బాణాసంచా దుకాణాలలో నాణ్యమైన కంపెనీలకు సంబంధించిన టపాసులు మాత్రమే అమ్మకాలు జరపాలని, నాసిరకం టపాసులను అమ్మినట్లు మా దృష్టికి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాణసంచా దుకాణాల నిర్వాహకులు ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా షాపుల ముందు ఇసుక బస్తాలు, నీళ్ళ బకెట్లు ఫైర్ ఎక్స్ టింగ్యూషర్స్ సిద్ధంగా ఉంచాలన్నారు. చిన్న పిల్లలను షాపుల వద్దకు రానివ్వద్దని తెలిపారు. ప్రమాదవశాత్తు ఎటువంటి ప్రమాదాలు సంభవించినా ఫైర్ సేఫ్టీ అధికారులకు వెంటనే తెలియజేయాలన్నారు. ప్రజలు దీపావళి పండుగ రోజు సిల్క్ లూజు వస్త్రాలు ధరించి బాణాసంచా కాల్చ వద్దాన్నారు. కాటన్ దుస్తులు, పాదరక్షలు ధరించి తగు జాగ్రత్తలు తీసుకుని మాత్రమే బాణా సంచా టపాసులు, కాకర్స్ కాల్చాలన్నారు. గ్రామాలలో బాణాసంచా టపాసులు కాల్చే సమయాలలో ప్రమాద వశాత్తు ఎటువంటి ప్రమాదాలు సంభవించినా భద్రాచలం అగ్ని మాపక కేంద్రానికి వెంటనే తెలియపరచాలన్నారు.





## విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా బస్సులు ఆపాలని ఎస్ఎఫ్ఐ ధర్నా

**క్రైమ్ మిర్రర్,మిర్యాలగూడ:** విద్యార్థులకు బస్సుల సౌకర్యం కల్పించాలనే డిమాండ్తో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్టీసి బస్టాండ్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్ నాయక్, కుర్ర సైదానాయక్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ బాలికల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వేలాదిమంది విద్యార్థులు దూర ప్రాంతాల నుంచి ప్రయాణిస్తూ ఉంటారు. బస్సులు నిర్దిష్ట సమయానికి రాకపోవడం వల్ల విద్యార్థులు పాఠశాలకు సమయానికి చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా బస్సులు ఆపాలని వారు ఆర్టీసి డిఎంను కోరారు.అదేవిధంగా, అవంతీపురం బాలుర వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులు కళాశాలకు వెళ్లేందుకు కూడా బస్సుల సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ సమస్యకు తక్షణమే పరిష్కారం చూపించాలనీ, బస్సులు ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీను నాయక్, దామరచర్ల మండల కార్యదర్శి వీరన్నతో పాటు ఇతర సభ్యులు సూర్య, వెంకటేష్, అఖిల్, కిరణ్, న్యూమాన్, నగేష్, ఉపేందర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వేతనాల్లేక ఇబ్బందుల్లో తాత్కాలిక తపాలా ఉద్యోగులు



**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** నల్లగొండ, సూర్యాపేట తపాలా శాఖల పరిధిలోని తాత్కాలిక (గ్యాప్) ఉద్యోగులు వేతనాల సమస్యతో సతమతమవుతున్నారు. సుమారు 114 మంది గ్యాప్ ఉద్యోగులు సబ్ పోస్టు ఆఫీసుల పరిధిలో పనిచేస్తున్నారు, అయితే వీరికి గత ఆరు నెలల నుండి ఒక సంవత్సరం వరకు వేతనాలు అందలేదు. ఈ ఉద్యోగుల నెలవారీ వేతనం సుమారు 12,000 నుండి 15,000 రూపాయలుగా ఉండగా, ఇప్పటి వరకు అందలేదు అని వారు వాపోతున్నారు.తమ వేతనాల గురించి అడిగితే స్థానిక తపాలా శాఖ అధికారులు ఫండ్ లేదని, పై నుండి ఆదేశాలు రావలసి ఉందని సమాధానమిస్తున్నారని గ్యాప్ ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. వేతనాలపై ప్రశ్నిస్తే తమకు డ్యూటీ నుంచి తొలగించి, వేరే వ్యక్తులకు పనులు ఇస్తున్నారని వారు అంటున్నారు. దసరా పండగ సందర్భంగా రెండు నెలల బోనస్ ఇస్తూ కనీసం నెల వేతనమూ అందకపోవడం ఆందోళన కలిగిస్తుందని తెలిపారు.నల్లగొండ డివిజన్లో 29 సబ్ పోస్టు ఆఫీసులు, సూర్యాపేట డివిజన్లో 28 సబ్ పోస్టు ఆఫీసులున్నాయి. ప్రతి సబ్ పోస్టు ఆఫీసు పరిధిలో 10 బ్రాంచ్ ఆఫీసులు ఉంటాయి. ప్రతి సబ్ పోస్టు ఆఫీసు కింద కనీసం ఇద్దరు గ్యాప్ ఉద్యోగులు ప్రైవేట్గా పనిచేస్తున్నారు.

## విద్యుత్ భారాన్ని ఆపడంలో బీఆర్ఎస్ విజయం సాధించినందుకు సంబరాలు

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పైన వేయాలనుకున్న 18,500కోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని ఆపిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రజల తరపున సంబరాలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపు మేరకు మంగళవారం నూతనకల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మొగుళ్ళ వెంకన్న,బత్తుల విద్యాసాగర్,మురగుండ్ల సైదులు, ఉప్పల వీరు యాదవ్,ఏనుగ లింగారెడ్డి, ఇమ్మిరెడ్డి రవి,కరుణాకర్ రెడ్డి,సంపత్,సురేందర్,వెంకటాచారి,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే తరాల భవిష్యత్తు అంధ కారం కాకుండా ఉండాలంటే రేపటి భావిపరులైన పిల్లలను సన్మార్గంలో నడిపించవలసిన ప్రధాన బాధ్యత తల్లి తండ్రులదే






## సామాజిక మార్గదర్శకులు వారే

నేటి మన సమాజంలో పాశ్చాత్య ధోరణి ప్రభావం పెరిగిన నేపథ్యంలో విచ్చలవడితనం , నైతిక విలువల పతనం, వ్యభిచారం , వివాహ వ్యవస్థ చిన్నాభిన్నం, నేరాలు, ఘోరాలు విస్తృతం కావడం , సామాజిక మధ్యమాల విష ప్రచారం , వివాహ వేతర సంబంధాలు , స్వలింగ సంపర్కాలు , అసమానతలు పెరగడం , కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుండటం నేపథ్యంలో దివ్య ఖురాన్ బోధనలు , ప్రవక్త మహమ్మద్ ( స ) జీవిత విధానం , ఇస్లాం మౌలిక ధర్మాల గురించి ప్రస్తుత తరం విస్మరించిన ఫలితమేనని , రాబోయే తరాల భవిష్యత్తు అంధ కారం కాకుండా ఉండాలంటే రేపటి భావిపరులైన పిల్లలను సన్మార్గంలో నడిపించవలసిన అవశ్యకత నేడు ఎంతో ఉందని , ఈ విషయంలో తల్లితండ్రులదే ప్రధాన బాధ్యత , వారే సామాజిక మార్గదర్శకులని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు . మంగళవారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో నైతికతే నిజమైన స్వేచ్ఛ అంశంపై జమాతే ఇస్లామి హింద్ మహిళ విభాగం ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇస్లామీ హిందూ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి ఇషరత్ బాను మాట్లాడుతూ మనదేశంలో పాశ్చాత్య సంస్కృతి వేగంగా ప్రబలిపోతున్న క్రమంలో మన విలువలు కూడా అంతే వేగంగా దిగజారి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు . పిల్లలు అల్లా అమానత్ , వారిని సరైన దారిలో నడిపించాల్సింది ఆ పిల్లల తల్లిదండ్రులే అన్నారు . తల్లి పాదాల కిందనే స్వర్గం ఉందని చెప్పిన ఇస్లాం గురించి విష ప్రచారం జరుగుతుందని , ఓవైపు మధ్యాపానం , వ్యభిచారం మరోవైపు అమ్మాయిలు జన్మిస్తే వారిని ఆ వెంటనే సజీవంగా పూడిచి వేసే అనాగరిక సమాజంలో నైతిక విలువలు పునాది మీద పుట్టిన దే ఇస్లామన్నారు . ఏదైనా విషయం పిల్లలకు సులువుగా అర్థం కావాలంటే మెల్లమెల్లగా వారికి ఆ విషయాన్ని బోధించాలని , ఇస్లాం తొలిదశలో మద్యపానం పై వెంటనే నిషేధం ప్రకటించక మద్యం సేవిస్తే నమాజు ఆచరించకూడదని వివరిస్తూ పూర్తిగా ఆ తర్వాత మద్యపానాన్ని నిషేధించిన విషయాన్ని ప్రస్తావించారు . ఇంతకుముందు ప్రసంగించిన వక్తలు ఈ విషయాన్ని చెప్పిన అంశాన్ని గుర్తుచేస్తూ మనమంతా ఈ విషయంలో సంఘటితంగా పనిచేయాలని పిలుపునిచ్చారు . జమాతే ఇస్లామీ హింద్ మహిళా విభాగం స్టేట్ డైరెక్టర్ బుష్రా రెహమాన్ మాట్లాడుతూ నైతిక విలువల పెంపుదల విషయంలో పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలతో స్నేహితులు గా అన్ని విషయాలలో మార్గదర్శకత్వం వహించాలని సూచించారు . టెక్నాలజీ , సామాజిక మాధ్యమాల విష ప్రభావం వారిపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు . జమాతే ఇస్లామీహింద్ మహిళా విభాగం స్టేట్ డైరెక్టర్ గజాల ఆతహర్ మాట్లాడుతూ దివ్య గ్రంథం ఖురాన్ లో అల్లా మానవులకు ఎలా జీవించాలి అనే విషయంపై స్వేచ్ఛ ఇచ్చాడని , ఆ స్వేచ్ఛ మరొకరి స్వేచ్ఛను హరించ కుండా చూసుకోవాలన్నారు . నేటి సామాజిక రుగ్మతలకు ప్రధాన కారణం గ్రహించిన తల్లిదండ్రులు వాటి ప్రభావం తమ పిల్లలపై పడకుండా నిజమైన స్వచ్ఛ నైతిక తో కూడిన దనే విషయాన్ని వివరించాలన్నారు . ఇంద్రనగర్ జమాతే ఇస్లామీ హింద్ అధ్యక్షురాలు హుస్సేన్ బి తెలుగులో ప్రసంగిస్తూ నైతికతే నిజమైన స్వేచ్ఛ అనే విషయాన్ని అనేక ఉదాహరణలతో వివరిస్తూ నైతిక విలువలు పడిపోతే మొత్తం సమాజం భవిష్యత్తు అంధకారం అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ పిల్లల తల్లిదండ్రులు ఈ విషయంలో తమ పిల్లల కు మార్గదర్శకత్వం వహించాలని పిలుపునిచ్చారు . తొలుత ఖురాన్ పఠనం తో బహిరంగ సభ ప్రారంభమైంది . సభ అనంతరం నైతి కతే నిజమైన స్వేచ్ఛ అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలైన వారికి షీల్డ్స్ , సర్టిఫికెట్ లను ప్రధానం చేశారు . అధ్యక్షత వహించిన జమాత్ ఇస్లాం హింద్ ఖమ్మం జిల్లా జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్ మహిళా శాఖ ఖిల్లా , ఇంద్రనగర్ , ఇస్లాంపేట అధ్యక్షురాల్లు అస్ఫియ అన్జుమ్ , హుస్సేన్ బీ , ఖాసిమ షాహిన్ , సమీనా , నుసరత్ , హాజీర సదఫ్ , నస్రీన్ నాజియా తబస్సు , ఫర్జానా , నసీమా , జహీరా నూర్జహాన్ ఆరిఫా , ఫాతిమా తదితరులు పాల్గొన్నారు .

# డిప్యూటీ డిఎంహెచ్ వో దామోదర్ పదవీ విరమణ





**ఘనంగా వీడ్కోలు పలికిన వైద్య ఆరోగ్య డిపార్ట్మెంట్**

**ఆయన సేవలను కొనియాడిన డిఎంహెచ్ వో**

**ఘనంగా సన్మానించిన చేవెళ్ల నియోజకవర్గ వైద్య ఆరోగ్య బృందం**

**చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):**రంగారెడ్డి జిల్లా డిప్యూటీ డిఎంహెచ్వో తుమ్మల దామోదర్ సోమవారం పదవీ విరమణ చేశారు.చేవెళ్ల నియోజకవర్గ వైద్య ఆరోగ్య డిపార్ట్మెంట్ నేతృత్వంలో సోమవారం శంకర్పల్లి మండల కేంద్రంలోని ఓ పంక్షన్ హాల్ లో వైద్యులు,వైద్య సిబ్బంది ప్రత్యేకంగా సమావేశమై ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మాట్లాడుతూ...తుమ్మల దామోదర్ 27ఏళ్ల పాటు వైద్య వ్యవస్థకు ఎన్నో రకాలుగా సేవలు అందించారని కొనియాడారు.ఇంత సుదీర్ఘ కాలం పాటు పని చేయడం చిన్న విషయం కాదన్నారు.దామోదర్ వైద్య విలువలకు పెద్దపీట వేసి వైద్య వ్యవస్థకు ఆయన అందించిన సేవలు మరువలేనివని,డిఎంహెచ్వో ఘనంగా సత్కరించి పదవీ విరమణ శుభాకాంక్షలు చాటారు.అంకిత భావంతో విధులు నిర్వర్తించి అందరి మన్ననలు పొందటం చాలా సంతోషంగా ఉందని దామోదర్ అన్నారు.పదవీ విరమణ సన్మాన వేడుకలో చేవెళ్ల నియోజకవర్గం వైద్య ఆరోగ్య వైద్యులు,సిబ్బంది,దామోదర్ అభిమానులు,కుటింబికులు తదితరులున్నారు.

# ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక..!



**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** ఉపాధిహామీ పథకం ద్వారా గొల్లపల్లి మండలంలో2023 ఏప్రిల్ 1 నుండి 2024 మార్చి 31 వరకు చేపట్టిన పనుల పై సామాజిక తనిఖీ బృందం గ్రామపంచాయతీలలో సోషల్ ఆడిట్ నిర్వహించి గ్రామసభలను నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సోషల్ ఆడిట్ లో వచ్చిన సమస్యల పై తనిఖీ బృందం వివిధ గ్రామాలలో నిర్వహించిన ఆడిట్లో వచ్చిన వాటిని చదివి వినిపించారు.పన్ని జరిగిన కొన్ని గ్రామాలలో ఉపాధి హామీ బోర్డులు ఏర్పాటు చేయకుండా.నాటిన మొక్కలు, ప్రస్తుతం ఉన్న మొక్కలు చాలావరకు తేడా ఉండడం. ఉపాధి హామీకొందరు కూలీలకు డబ్బులు ఖాతాలలో పడకపోవడం కొన్ని గ్రామాలలో ఒకరి స్థానంలో ఒకరు పని చేయడం. ఉపాధి హామీ పనుల్లో అక్కడక్కడ చిన్న చిన్న పొరపాటు జరగడంతో జిల్లా అధికారుల దృష్టికి రావడం తో వారినుడి 1,41,642 రికవరీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ . మదనమోహన్ , DRDO క్రిష్ణ రెడ్డి , ombudsman,S.రామ్ రెడ్డి MPDO సురేష్ రెడ్డి MPOప్రభాకర్ రావు AE,PR దేవేందర్ రెడ్డి అసిస్టెంట్ మేనేజర్ విజిలన్స్ పాండురంగ SRP. APO వేణు,అనిల్పంచాయతీ సెక్రెటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్స్ , మేట్లులు , కంప్యూటర్ ఆపరేటర్స్ , టెక్నికల్ అసిస్టెంట్స్ , తదితరులు పాల్గొన్నారు.





# సీఎం రేవంత్ ఇంటివద్ద భద్రతా మార్పులు

## బెటాలియన్ పోలీస్ సిబ్బందిని తొలగింపు
## ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు
## సీఎం సెక్యూరిటీ వింగ్ కీలక నిర్ణయం



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం వద్ద భద్రతా ఏర్పాట్లలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఇప్పటివరకు సీఎం ఇంటివద్ద బందోబస్తు విధులు నిర్వహించిన బెటాలియన్ పోలీస్ సిబ్బందిని సీఎం సెక్యూరిటీ వింగ్ తప్పించింది. వారి స్థానంలో ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) సిబ్బందితో భద్రత కల్పించింది. సీఎం ఇంటికి మూడు వైపులా ఉన్న 22 మంది టీజీఎస్‌పీ సిబ్బందిని మార్చి ఏఆర్ సిబ్బందిని నియమించారు. గత కొన్ని రోజులుగా బెటాలియన్ పోలీసులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ఉన్నతాధికారులు ఈ మార్పులు చేశారు. హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర స్పెషల్ పోలీసులు నిరసనలు చేస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బెటాలియన్ పోలీసుల నిరసనలు, ధర్నాలతో హోరెత్తిస్తుండడంతో ఇంటెలిజెన్స్ పోలీసులు అలర్ట్ అయ్యారు. ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీలో ఉన్నతాధికారులు కీలక మార్పులు చేశారు. ముఖ్యమంత్రి నివాసం వద్ద ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. సమస్యలు పరిష్కరించాలంటూ టీజీఎస్పీ పోలీసులు కుటుంబసభ్యులతో కలిసి పెద్దఎత్తున నిరసనలు చేస్తున్న సంగతి తెలిసిందే. దీంతో నిరసనలు చేస్తూ నిబంధలకు విరుద్ధంగా వ్యవహరించారంటూ క్రమశిక్షణా చర్యల పేరుతో 39 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లను శనివారం నాడు పోలీస్ ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఆదివారం నాడు ఏఆర్ ఎస్సై, మరో హెడ్ కానిస్టేబుల్ సహా ఏకంగా 10 మందిని ఉద్యోగాల నుంచి శాశ్వతంగా తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయినప్పటికీ వీరి ఆందోళనలు మాత్రం ఆగడం లేదు. తమకు వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పించాలని బెటాలియన్ పోలీసులు ఆందోళనలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్ రెడ్డి నివాసం వద్ద ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది జనవరిలోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రతా సిబ్బందిని మార్చివేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అప్పుడు ఉన్న భద్రతా సిబ్బందిలో ఎక్కువ మంది గత సీఎం కేసీఆర్ వద్ద పని చేసిన వారే. అయితే ముఖ్యమంత్రి కార్యాలయం, ఆయనకు సంబంధించిన వ్యక్తిగత, అధికారిక సమాచారం బయటకు వెళ్తోందని మార్పులు చేశారు. పాత వారిని తొలగిస్తూ కొత్త భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేశారు. అయితే సమాచారం బయటకు వెళ్లడంపై సీఎంవో, ఇంటెలిజెన్స్ అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు అప్పుడు భారీగా మార్పులు చేశారు. అలాగే ప్రస్తుతం టీజీఎస్పీ పోలీసుల నిరసనల నేపథ్యంలో ఉన్నతాధికారులు ముందుగానే అప్రమత్తం అయ్యారు.

# డబుల్ ఇళ్ల పేరుతో ఘరానా మోసం

### 15 మంది లక్షలు కాజేసిన దుండగుడు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట భారీ మోసానికి పాల్పడ్డారు. 15 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట వేణుగోపాల్ దాస్ అనే కేటుగాడు కుచ్చు టోపీ పెట్టాడు. కేపీహెచ్‌బీ కాలనీలో 15 మంది బాధితులను అతను మోసం చేశాడు. ఒక్కొక్కరి దగ్గర నుంచి లక్షన్నర రూపాయల నుంచి రెండున్నర లక్షల రూపాయల దాకా వేణుగోపాల్ వసూలు చేశాడు. కిలీ పత్రాలు, ఇళ్లకు సంబంధించిన నకిలీ తాళాలు బాధితులకు ఇచ్చి నిందితుడు బోల్తా కొట్టించాడు. తాళాలతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్దకు వెళ్లిన బాధితులకు భారీ షాక్ తగిలింది. అసలైన లబ్దిదారులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల దగ్గర ఉండటంతో బాధితులు విస్తుపోయారు. మోసపోయామని తెలుసుకొని లబోదిబోమంటూ కేపీహెచ్‌బీ పోలీసులను బాధితులు ఆశ్రయించారు. తమకు న్యాయం చేయాలని పోలీసులకు బాధితులు పిర్యాదు చేశారు. నిందితుడు వేణుగోపాల్‌ను వెంటనే అరెస్ట్ చేసి ఈ కేసును ముమ్మరంగా దర్యాప్తు జరిపించాలని బాధితులు పోలీసులను వేడుకున్నారు.

# ప్రజావాణికి 588 దరఖాస్తులు రాక



**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 588 దరఖాస్తులు అందాయి. మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 221, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 98, విద్యుత్ శాఖ కు సంబంధించి 84, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 55, ప్రవాసీ ప్రజావాణి ద్వారా 4, ఇతర శాఖలకు సంబంధించి 126, దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు డ్రగ్స్ టెస్ట్ చేయాలి

## కాంట్రవర్సీకి కేంద్రంగా జన్వాడ ఫామ్ హౌజ్
## కెటిఆర్ బినామిగా విజయ్ మద్దూరి
## రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరికీ డ్రగ్స్ టెస్ట్ చేయాలని రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. విజయ్ మద్దూరి కేటీఆర్ బినామీ అని అనిల్ కుమార్ యాదవ్ ఆరోపించారు. గత ప్రభుత్వం డ్రగ్స్ కేసును ఎలా దారి మళ్లించిందో అందరికీ తెలుసన్నారు. జన్వాడ పామ్ హౌస్ అంటే నే కాంట్రవర్సీ అని అన్నారు. డ్రగ్స్ వ్యవహారం బయటికొచ్చిన ప్రతిసారి ఆ పార్టీ ఎమ్మెల్యేలు బయటికి వచ్చి మాట్లాడుతున్నారని ఆరోపించారు. సిగ్గు, శరం ఉంటే డ్రగ్స్ టెస్ట్ చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన గాంధీభవన్ లో మీడియాతో మాట్లాడుతూ..రాజ్ పాకాలా, విజయ్ మద్దూరిని వెనకేసుకు రావడానికి కేటీఆర్‌కు సిగ్గుండాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా చేస్తుంటే.. వాళ్ళు డ్రగ్స్ ని ప్రేరేపించాలని చూస్తున్నారని విమర్శించారు. తెలంగాణను కేసీఆర్ కుటుంబం ఏం చేయాలనుకుంటుందో చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్ పాకాల తనకు డ్రగ్స్ ఇచ్చారని విజయ్ ఒప్పుకున్నారని చెప్పారు. ఇప్పుడు స్టేట్ మెంట్ మార్చుతున్నారని మండిపడ్డారు. ఫాంహౌస్ దొర కేసీఆర్ డీజీపీకి ఫోన్ చేసి ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. ఈ కేసులో ఆయన పర్సనల్ ఇంట్రెస్ట్ ఏమిటో అర్థం కావడం లేదన్నారు. కేసీఆర్ బయటికి రావాలని, ఆయన ఎక్కడ ఉన్నారని ప్రజలు అడుతున్నారని అన్నారు.రాజ్యసభ సభ్యుడు, కాంగ్రెస్ నేత అనిల్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారాస ఎమ్మెల్యేందరికీ డ్రగ్స్ టెస్టులు చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. డ్రగ్స్ బయట పడిన ప్రతిసారి వాళ్లు బయటకు వచ్చి మాట్లాడుతున్నారు. భారాస ఎమ్మెల్యేలు డ్రగ్స్ టెస్టులు చేయించుకోవాలి. రాజ్ పాకాల, విజయ్ మద్దూరిని వెనుకేసుకరావడానికి కేటీఆర్‌కు సిగ్గు ఉండాలి. గత ప్రభుత్వం డ్రగ్స్ కేసుని ఏ విధంగా దారి మళ్లించిందో ప్రజలకు తెలుసు. జన్వాడ పామ్ హౌస్ అంటేనే వివాదాలకు కేంద్రం. ఒకసారి దీపావళి ఫెస్టివల్, ఇంకోసారి గృహ ప్రవేశం అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా చేస్తుంటే.. వాళ్లు డ్రగ్స్‌ను ప్రేరేపించాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు.

# యువత తలచుకుంటే అద్భుతాలు

### రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో కిషన్ రెడ్డి

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** యువతతో ఎన్నో అద్భుతాలు చేయవచ్చని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. వికసిత్ భారత్ దిశగా ముందుకెళ్తున్నామని, మరో 25 ఏళ్ల పాటు మనకు అమృత కాలమని తెలియజేశారు. వివిధ దేశాలలో యువత జనాభా తగ్గుతోందని, మన వద్ద పుష్కలంగా ఉన్నారని కేంద్ర మంత్రి తెలిపారు. హైదరాబాద్ నగరంలోని భారతీయ విద్యాభవన్ పాఠశాలలో రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో ఎంపికైన 155 మందికి నియామక పత్రాలు అందించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. శాంతిభద్రతలు సరిగా లేకుంటే దేశంలోకి పెట్టుబడులు రావని, తీవ్రవాదులను కఠినంగా శిక్షిస్తున్నామన్నారు. విద్యుత్ ఉత్పత్తి పెంచి అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తున్నామని, విద్యుత్ కొరత లేకుండా చర్యలు తీసుకున్నామని, వ్యవసాయ విధానంలో పెను మార్పులు తీసుకొచ్చామన్నారు.

# తెలంగాణ పోలీసులకు దీపావళి శుభవార్త

### సరెండర్ లీవ్‌ల బడ్జెట్ రూ.182.48 కోట్లు విడుదల

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం దీపావళి శుభవార్త తెలిపింది. పోలీస్ సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్‌ల బడ్జెట్ రూ. 182.48 కోట్లను మంజూరు చేసింది. సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టిల ఆదేశాల మేరకు ఆర్థికశాఖ ఉత్తర్వులను జారీ చేసింది. ఎంతోకాలంగా పోలీస్ సిబ్బంది ఎదురుచూస్తున్న సరెండర్ లీవ్‌లకు సంబంధించిన బడ్జెట్‌ను విడుదల చేయడంపై పోలీస్ అధికారుల సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. మిగిలిన బకాయిలను దశలవారీగా త్వరితగతిన మంజూరు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. ఇంతకాలం పోలీసు సిబ్బందికి సరెండర్ డబ్బులు సకాలంలో అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారాలు, సెలవులు, పండగలు... ఇతర ముఖ్యదినాల్లో సైతం పోలీసులు విధులు నిర్వహించాల్సి ఉంటుంది. గతేడాది జూలై, నవంబర్, ఈ ఏడాది జనవరికి సంబంధించిన డబ్బులు చాలా మంది పోలీసు సిబ్బందికి అందలేదు. నెలలో 30 రోజులూ డ్యూటీలో ఉండాల్సిందే. అందుకే వీరికి ప్రభుత్వం ప్రోత్సాహకంగా సరెండర్ లీవ్స్ పేరుతో ప్రోత్సాహకం అందిస్తోంది. దీనికి తోడు ఆరు నెలలుగా టీఏ, నాలుగేళ్లుగా డీఏలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సరెండర్స్‌పై ఆశలు చిగురిస్తున్నాయి. తాజాగా ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో పోలీసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పిఎసి సమావేశాన్ని బహిష్కరించిన బిఆర్ఎస్

## నిబంధనలకు విరుద్ధంగా పిఎసి నియామకం
## విపక్షనేత కెసిఆర్ సూచించిన వారినే చైర్మన్ చేయాలి
## మీడియా సమావేశంలో మాజీమంత్రి వేముల

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** పబ్లిక్ అకౌంట్స్ కమిటీ మీటింగ్‌ను బీఆర్ఎస్ బాయ్ కాట్ చేసింది. అసెంబ్లీ సంప్రదాయాలకు విరుద్ధంగా పీఏసీ చైర్మన్‌ను నియమించారని బీఆర్ఎస్ ఆరోపించింది. పీఏసీ సమావేశంలో బీఆర్ఎస్ సభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి, సత్యవతి రాథోడ్, ఎల్.రమణ నిరసన తెలిపారు. అనంతరం తెలంగాణ భవన్‌లో గులాబీ నేతలు మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీ ఎవరిని సూచిస్తే వారిని పీఏసీ చైర్మన్‌గా కేసీఆర్ నియమించారని మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. క్రిష్ణారెడ్డి, గీతారెడ్డిని పీఏసీ చైర్మన్లుగా చేశామన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ సూచించిన కే సీ.వేణుగోపాల్ పీఏసీ చైర్మన్ అయ్యారని తెలిపారు. అయితే కేసీఆర్ సూచించిన హరీష్ రావు నామినేషన్‌ను ఎందుకు తిరస్కరించారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నేత కేసీఆర్ సూచించిన హరీష్ రావును పీఏసీ చైర్మన్‌ను చేయాలని డిమాండ్ చేశారు. అరికేపూడి గాంధీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని మంత్రి శ్రీధర్ బాబు అంటున్నారని మండిపడ్డారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అధిష్ఠానానికి లేఖ రాశారన్నారు. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలతో పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవాలని ఏఐసీసీ చెప్పిందని మహేష్ కుమార్ గౌడ్ అంటున్నారన్నారు. ఆస్తులు కాపాడుకునేందుకు ఎమ్మెల్యేలు పార్టీ మారారని పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ చెప్పారన్నారు.

# దీపావళి కానుకగా మూడు గ్యాస్ సిలిండర్లు

## ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం
## సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న మంత్రి రవీంద్ర

**సింహాచలం,(క్రైమ్ మిర్రర్):** మహిళలకు దీపావళి కానుకగా మూడు గ్యాస్ సిలిండర్ల బుకింగ్ మొదలు అయ్యిందని మంత్రికొల్లు రవీంద్ర అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని వనరులనుఉపయోగించుకుంటూ అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు. సింహాద్రి అప్పన్న స్వామిని మంత్రి కొల్లు రవీంద్ర మంగళవారం ఉదయం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికి దేవస్థానం అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం కప్పస్తంభం ఆలింగనం, బేడ మండపం ప్రదక్షిణ చేసిన మంత్రి కొల్లు రవీంద్ర అంతరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వేద ఆశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదం చిత్రపటాన్ని మంత్రికి ఆలయ అధికారులు అందజేశారు. దర్శనానంతరం మంత్రి మాట్లాడుతూ... సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్రంలో ఉన్న అన్ని సమస్యలు పరిష్కారం కావాలన్నారు. మంచి పరిపాలన అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం రెండు వేల రూపాయలు ఉన్న పెన్షన్‌ను మూడు వేల రూపాయలు చేయడానికి ఐదు సంవత్సరం పాటు సమయం తీసుకుందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పెన్షన్‌ను నాలుగువేలు ఇస్తున్నామన్నారు. ప్రతి నెల ఒకటో తారీఖున లబ్దిదారులు ఇంటికెళ్లి పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని.. ఒకటో తేదీ ఆదివారం పడితే 31వ తారీఖున పెన్షన్ ఇస్తున్నామని చెప్పారు. ఇచ్చిన హామీలు అన్నీ

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

క్రైమ్ మిర్రర్
స్పోర్ట్స్
8
బుధవారం
30-10-2024

# మంధాన మెరుపులు

## సూపర్ సెంచరీతో విజృంభణ

## చివరి వన్డేలో న్యూజిలాండ్‌పై ఘన విజయం

## 2-1తో సిరీస్ భారత్ కైవసం




**భారత పర్యటనకు వచ్చిన న్యూజిలాండ్ పురుషుల జట్టు రోహిత్ సేనకు కొరకరాని కొయ్యగా మారి టెస్టు సిరీస్‌ను ఒడిసిపట్టుకున్నా.. టీ20 ప్రపంచ చాంపియన్లుగా ఇక్కడకు వచ్చిన కివీస్ అమ్మాయిల జట్టుకు మాత్రం హర్మన్‌ప్రీత్ కౌర్ సేన అనూహ్య షాకిచ్చింది. అబ్బాయిలు సిరీస్ కోల్పోయినా అమ్మాయిలు మాత్రం వదల్లేదు. అహ్మదాబాద్ వేదికగా జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను భారత్ 2-1తో గెలుచుకుంది. కీలక మ్యాచ్‌లో స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన రికార్డు శతకంతో మెరవగా హర్మన్‌ప్రీత్ కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడింది.**



అహ్మదాబాద్: భారత్, న్యూజిలాండ్ మహిళల క్రికెట్ జట్ల మధ్య జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను టీమ్‌ఇండియా 2-1తో గెలుచుకుంది. మంగళవారం ముగిసిన సిరీస్ నిర్ణయాత్మక మూడో వన్డేలో భారత్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. గత రెండు మ్యాచ్‌లలో విఫలమైన స్మృతి మంధాన (122 బంతుల్లో 100, 10 ఫోర్లు) శతకానికి తోడు హర్మన్‌ప్రీత్ (63 బంతుల్లో 59 నాటౌట్, 6 ఫోర్లు) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడటంతో కివీస్ నిర్దేశించిన 233 పరుగుల లక్ష్యాన్ని భారత్ 44.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కీలక ఇన్నింగ్స్ ఆడిన మంధానకే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కగా దీప్తి శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' లభించింది. అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన కివీస్ 49.5 ఓవర్లలో 232 పరుగులకు ఆలౌట్ అయింది. బ్రూక్ హ్యాలీడే (96 బంతుల్లో 86, 9 ఫోర్లు, 3 సిక్సర్లు), జార్జియా ప్లిమ్మర్ (67 బంతుల్లో 39, 6 ఫోర్లు) రాణించారు.

### ఆదుకున్న బ్రూక్

టాస్ నెగ్గి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న కివీస్‌కు ఆదిలోనే వరుస షాకులు తాకాయి. గత మ్యాచ్‌లో అర్ధ సెంచరీలతో కదం తొక్కిన సుజీ బేట్స్ (4), కెప్టెన్ సోఫీ డెవిన్ (1)తో పాటు లారెన్ (1) తడబడ్డారు. జెమీమా రోడ్రిగ్స్ మెరుపు ఫీల్డింగ్‌తో సుజీని రనౌట్ చేసింది. 11 ఓవర్లలోపే ఆ జట్టు మూడు కీలక వికెట్లు కోల్పోవడంతో క్రీజులోకి వచ్చిన బ్రూక్ సంయమనంతో ఆడింది. ఓపెనర్ ప్లిమ్మర్ (39)తో కలిసి నాలుగో వికెట్‌కు 30 పరుగులు జోడించిన ఆమె వికెట్ కీపర్ ఇసాబెల్లా గేజ్ (25)తో 64 పరుగులు జతచేసింది. 72 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తిచేసుకున్న బ్రూక్.. ఆఖరి ఓవర్లలో నిష్క్రమించినా లీ తహుహు (24 నాటౌట్) వేగంగా ఆడి కివీస్‌కు పో రాడే స్కోరును అందించింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ (3/39), ప్రియా మిశ్రా (2/41) రాణించారు.

### మెరిసిన మంధాన

గత రెండు మ్యాచ్‌లలో నిరాశపరిచిన స్మృతి మంధాన కీలక మ్యాచ్‌లో మాత్రం సత్తా చాటింది. షఫాలీ (12) మరోసారి విఫలమైనా మంధాన మాత్రం క్రీజులో కుదురుకునేదాకా ఆచితూచి ఆడింది. వన్‌డౌన్‌లో వచ్చిన యస్తికా భాటియా (35)తో కలిసి రెండో వికెట్‌కు 76 పరుగులు జోడించింది. ఈ ఇద్దరూ కివీస్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. అర్ధ సెంచరీ దిశగా సాగుతున్న యస్తికా.. డెవిన్ వేసిన 21వ ఓవర్లో ఆఖరి బంతికి ఆమెకే రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. ఈ క్రమంలో హర్మన్‌ప్రీత్‌తో జత కలిసిన మంధాన.. బ్యాట్‌కు పనిచెప్పింది. 73 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్న ఆమె.. ఆ తర్వాత జోరు పెంచింది. డెవిన్ 37వ ఓవర్లో వరుసగా రెండు ఫోర్లు కొట్టి 90లలోకి వచ్చిన మంధాన.. కార్సన్ 40వ ఓవర్లో లాంగాఫ్ దిశగా సింగిల్ తీసి కెరీర్‌లో 8వ శతకాన్ని పూర్తిచేసింది. సెంచరీ తర్వాత మరుసటి బంతికే ఆమె పెవిలియన్ చేరినా జెమీమా రోడ్రిగ్స్ (22), హర్మన్‌ప్రీత్ భారత్‌ను విజయతీరాలకు చేర్చారు. స్మృతి శతకాల సంఖ్య.

### సంక్షిప్త స్కోర్లు

**న్యూజిలాండ్:** 49.5 ఓవర్లలో 232 ఆలౌట్ (బ్రూక్ 86, ప్లిమ్మర్ 39, దీప్తి 3/39, ప్రియా 2/41)

**భారత్:** 44.2 ఓవర్లలో 236/4 (మంధాన 100, హర్మన్‌ప్రీత్ 59 నాటౌట్, హన్నా 2/47, డివైన్ 1/44)

# అమోయ్ కుమార్ అవినీతి లీలలు..!

- గుట్టల బేగంపేట్ లో 42 ఎకరాలు
- గోపన్ పల్లిలో 50 ఎకరాలు
- శేరిలింగంపల్లి లో 110 ఎకరాలు
- మాదాపూర్ లో 5 ఎకరాలు
- హాఫీజ్ పేట్, కొండాపూర్ లో 20 ఎకరాలు
- మోకిల్లాలో బిల్లా దఖలు భూములు 115 ఎకరాలు
- వట్టినాగుల పల్లిలో 20 ఎకరాలు
- గండిపేట్ ఖానాపూర్ లో 150 ఎకరాలు
- మియాపూర్ లో 27 ఎకరాలు
- గచ్చిబౌలిలో 76 ఎకరాలు
- ఇలా ఎన్నో ప్రభుత్వ భూములను ప్రయివేట్ పరం చేసిన ఘనుడు...



గండిపేట్(క్రైం మిర్రర్): శేరిలింగంపల్లి మండలం గుట్టల బేగంపేట్ గ్రామం సర్వే నెంబర్ 63లో ప్రభుత్వానికి 42 ఎకరాల సర్కార్ భూమి ఉండేది. ఈ ప్రాంతంలో ఎకరా భూమి విలువ సుమారు రూ.50 కోట్లు ఉంటుంది. అంటే ఈ మొత్తం భూమి విలువ బహిరంగ మార్కెట్లో సుమారు రూ.2,100 కోట్లు ఉంటుంది. సెత్వార్ రికార్డులను పరిశీలిస్తే ఇప్పటికీ ఈ భూమి సర్కార్ ల్యాండ్ గానే రికార్డ్ లో నమోదై ఉంది. దీనిపై ప్రస్తుతం ఓ ప్రైవేట్ కంపెనీ తరపున కోర్టులో కేసు నడుస్తోంది. అయితే ఈ పంచాదీ కోర్టులో ఉండగానే అప్పటి జిల్లా కలెక్టర్ డి.అమోయ్ కుమార్ (కన్ఫర్డు ఐఏఎస్) గతేడాది 2022 డిసెంబర్ లో దీనికి పట్టాలిచ్చేశారు.

– అలాగే శేరిలింగంపల్లి మండలం గోపన్ పల్లిలోని సర్వే నెంబర్ 124/10, 11లలో ప్రభుత్వానికి 50 ఎకరాల ల్యాండ్ ఉంది. దీని విలువ బహిరంగ మార్కెట్లో ఎకరం రూ.40 కోట్ల చొప్పున పలుకుతుంది. ఈ లెక్కన ల్యాండ్ విలువ ఓపెన్ మార్కెట్ లో సుమారు రూ.2 వేల కోట్ల వరకూ ఉంటుంది. అయితే ఇంతటి విలువైన భూమికి తమకు ఎన్వోసీ (నో అబ్జెక్షన్ సర్టిఫికెట్) ఇవ్వాలని గతంలో సిరిస్ లిమిటెడ్ (యజమాని గోకరాజు సుబ్బరాజు అలియాస్ సిరీస్ రాజు) అనే కంపెనీ నాంపల్లిలోని సీసీఎల్ఏకు దరఖాస్తు పెట్టుకోగా.. అప్పట్లో ఆ కంపెనీ అప్లికేషన్ ను రిజెక్ట్ చేయబడింది. కానీ, మన అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ డి.అమోయ్ కుమార్ దీన్ని పట్టా భూమిగా మార్చేసి.. వారికి ఆయాచిత లబ్ధి చేకూర్చడం గమనార్హం.

– రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం శేరిలింగంపల్లి గ్రామం సర్వే నెంబర్ 90, 91 టు 102లోని 110 ఎకరాల భూమిని 1964 %-% 65లో అప్పటి ప్రభుత్వం అలూమిని కంపెనీకి కేటాయించింది. ఈ భూమి ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో ఎకర రూ.50 కోట్లు పలుకుతోంది. దీనిపై ప్రభుత్వం అలూమిని కంపెనీ, అబుబకర్ అనే వ్యక్తుల మధ్య సుప్రీంకోర్టులో కేసు కూడా నడుస్తోంది. ఈ వ్యవహారాన్ని పరిష్కారించాలని సుప్రీంకోర్టు ఓ కమిషన్ ఏర్పాటు చేసి.. దాని బాధ్యతలను జస్టిస్ నర్సింహా రెడ్డికి అప్పగిస్తూ.. రిపోర్టు సబ్మిట్ చేయాలని ఆదేశించింది. అయితే కొన్ని అనివార్య కారణాల రీత్యా ఇప్పటి వరకూ ఈ కేసులో జస్టిస్ నర్సింహా రెడ్డి సుప్రీం కు నివేదికను అందజేయలేదు. అయితే ఈ పంచాదీ సుప్రీంలో పెండింగ్ లో ఉండగానే.. ఈ వ్యవహారంలో జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, శేరిలింగంపల్లి తహశీల్దార్ వంశీ మోహన్, అప్పటి రంగారెడ్డి జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ లు కలుగజేసుకొని ఓ పార్టీకి అనుకూలంగా వ్యవహరించడం గమనార్హం.

- మాదాపూర్ గ్రామం, శేరిలింగంపల్లి మండలం సర్వే నెంబర్ 68లో సుమారు 5ఎకరాల ప్రభుత్వ భూమిని పట్టగా మార్చారు. దీని విలువ బహిరంగ మార్కెట్ లో సుమారు ఎకరానికి రూ. 60 కోట్లు, మొత్తం భూమి విలువ రూ. 300 కోట్లు. ఇంత విలువైన భూమిని బాధత్యగల జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ శేరిలింగంపల్లి తహశీల్దార్ వంశీ మోహన్, జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసు లు స్వార్థ ప్రయోజనాల కోసం ప్రభుత్వ భూమిని ధారాదత్తం చేశారు.
- ఇక శేరిలింగంపల్లి మండలం హాఫీజ్ పేట్ గ్రామంలోని సర్వే నెంబర్ 80 భూమి ప్రభుత్వానికి సంబంధించింది. ప్రస్తుతం ఈ భూమిపై కోర్టులో కేసు నడుస్తోంది. అయితే ఈ భూమితో పాటు కొండాపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 87, 88ల్లోని భూమి కలుపుకొని పట్టాలు మంజూరు కావడం విస్మయం కల్గించే వ్యవహారంగా మారింది. ఈ భూమి విలువ బహిరంగ మార్కెట్లో ఎకర రూ.50 కోట్ల చొప్పున మొత్తం రూ.500 కోట్లు పలుకుతోంది. అయితే ఇంత విలువైన భూమికి అమోయ్ కుమార్, ఆయన తాబేదారు ఆఫీసర్లు పట్టాలిచ్చేయడం విశేషం.
- శంకరపల్లి మండలం మోకిలా–కొండాపూర్ గ్రామాల మధ్య 150 ఎకరాల భూమి చాన్నాళ్లుగా వివాదాస్పదంగా ఉంది. ఈ భూమి ఏ గ్రామ పరిధిలోకి వస్తుందనే అంశంపై క్లారిటీ లేదు. వాస్తవానికి సర్వే నెంబర్స్ లేని భూములను బిల్లా దాఖల భూమి అని పిలుస్తుంటారు. వీటిపై హక్కు రాష్ట్ర ప్రభుత్వానికే ఉంటుంది. కానీ, ఈ విషయాన్ని అస్సలు పట్టించుకోకుండా పాత జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ దీన్ని ఓ ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టారు. ఈ భూమికి 555 అనే సర్వే నెంబర్ ను క్రియేట్ చేసి ప్రైవేట్ వ్యక్తులు ప్లాట్లు చేసుకునేందుకు అనుమతించడం గమనార్హం.
- శంకరంపల్లి మండలం వట్టినాగులపల్లి గ్రామం సర్వే నెంబర్స్ 186, 187లలో 20 ఎకరాల భూదాన్ భూములుండేవి. ఈ భూమి బహిరంగ మార్కెట్లో సుమారు ఎకరాకు రూ.30 కోట్ల వరకూ పలుకుతోంది. అయితే ఇంతటి విలువైన ల్యాండ్ ను అమోయ్ కుమార్, బిఆర్ఎస్ ఎమ్మెల్యే, అనురాగ్ యూనివర్సిటీ యజమాని పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎల్.బి.నగర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే డి. సుధీర్ రెడ్డి, సిద్ధిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే టి.హరీశ్ రావు అనుయాయులకు కట్టబెట్టడడం విస్మయం కల్గిస్తోంది. ఫలితంగా అప్పటి జిల్లా కలెక్టర్ అమోయ్ నిర్ణయం వల్ల సుమారు రూ.600 కోట్ల స్కాం జరిగినట్లు అర్థమవుతోంది.
- గండిపేట్ మండలం ఖానాపూర్ గ్రామంలోని 150 ఎకరాల బిల్లా దాఖల భూమి ఉంది. దీని విలువ బహిరంగ మార్కెట్లో రూ.6,000 కోట్లుంటుంది. కానీ, ఇంతటి విలువైన ల్యాండ్ కు 65 అనే సర్వే నెంబర్ ను క్రియేట్ చేసి ప్రతాప్ జంగలే, ఇతరులకు పట్టా చేయడం గమ్మత్తుగా ఉంది. వాస్తవానికి సర్వే నక్ష ప్రకారం 65 సర్వే నెంబర్ అదే గ్రామంలోని ఓ కుంటకు సంబంధించింది.
- శేరిలింగంపల్లి మండలం మియాపూర్ గ్రామం సర్వే నెంబర్ 69లో 27 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. దీని విలువ బహిరంగ మార్కెట్లో ఎకరా రూ.50 కోట్లు పలుకుతోంది. అంటే ఓపెన్ మార్కెట్ లో దీని వాల్యూ రూ.1,350 కోట్లన్న మాట. అయితే ఇంతటి విలువైన సర్కారీ భూమిలో బిల్డింగ్స్ కట్టుకునేందుకు అప్పటి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అనుమతులు ఇవ్వడం విస్మయం కల్గిస్తోంది. దీనికి జీహెచ్ఎంసీ అధికారులు, అప్పటి శేరిలింగంపల్లి తహశీల్దార్, సర్వే సెటిల్ మెంట్స్ అధికారులు జీ హుజురు అనడం విడ్డూరంగా ఉంది.
- శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలిలోని సర్వే నెంబర్స్ 38-54 వరకు గల ల్యాండ్స్ సీలింగ్ సర్ ప్లస్ భూములు. మొత్తం 76 ఎకరాల వరకు ఉంటుంది. ఈ భూమి బహిరంగ మార్కెట్లో ఎకరం రూ.50 కోట్ల చొప్పున 3,800 వరకు ఉంటుంది. అయిత్తే ఇంతటి విలువైన ప్రభుత్వ భూమిలో ఇప్పటికే ఫినిక్స్ యజమాని చుక్కపల్లి సురేష్, వైసీపీ ఎంపి అయోధ్య రామిరెడ్డి, శిల్పా నాగిరెడ్డి, మినాక్షి రియల్ ఎస్టేట్ సంస్థలు, వ్యక్తులు తిష్ట వేయడం గమనార్హం.
- మరోవైపు శేరిలింగంపల్లి మండలం గోపన్ పల్లి గ్రామం సర్వే నెంబర్స్ 36, 37 పూర్తిగా ప్రభుత్వానికి సంబంధించినవే. ఈ రెండు సర్వే నెంబర్స్ లో కలిపి సుమారు 600 ఎకరాలుంటుంది. ఈ భూమిలో నర్సింగరావు, అతని బ్రదర్స్ కు రెవెన్యూ అధికారులు 90 ఎకరాల భూమిని స్వాధీనంలోకి తీసుకునేందుకు అప్పగించడం గమ్మత్తుగా ఉంది. అలాగే సర్వే నెంబర్ 36లో మరికొంత ల్యాండ్ ను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయడం విస్మయం కల్గిస్తోంది.
- మహేశ్వరం మండలం మహేశ్వరం–తుమ్మలూరు గ్రామాల మధ్య ప్రభుత్వానికి 70 ఎకరాల భూమి ఉంది. దీని విలువ బహిరంగ మార్కెట్లో రూ.210 కోట్ల వరకూ ఉంటుంది. దీన్ని మన పాత జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, మాజీ మంత్రి, మహేశ్వరం బిఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అనుయాయులకు కట్టబెట్టే యత్నం చేయడం గమనార్హం.
- మొత్తంగా అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా పని చేసిన డి.అమోయ్ కుమార్, ఆయన తాబేదారు ఆఫీసర్లు కలిసి సుమారు రూ.25 నుంచి రూ. 30 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను బీఆర్ఎస్ పెద్దల అండతో పరాధీనం చేసేయడం గమనార్హం.
- గత ప్రభుత్వ నాయకుల అండతో కలెక్టర్ అమోయ్ కుమార్, అప్పటి శేరిలింగంపల్లి మండలం తహశీల్దార్, డిప్యూటి కలెక్టర్ వంశీ మోహన్, రంగారెడ్డి జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ లు వేల కోట్ల రూపాయల విలువ గలగిన ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేసి, ప్రభుత్వ సొమ్మును కొల్లగొట్టారన్న విషయం ఆధారాలతో సహా బహిర్గతమైనా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడ్డ ఐఏఎస్ లు, ఉన్నతాధికారులపై చర్యలు తీసుకోకుండా, శాఖలు మార్చి బదిలీలు చేయడం శోచనీయం.

# గిల్, రషీద్.. గుజరాత్‌తోనే!

న్యూఢిల్లీ: కెప్టెన్ శుభ్‌మన్ గిల్, స్టార్ స్పిన్నర్ రషీద్‌ఖాన్, సుదర్శన్‌ను ఐపీఎల్ మాజీ చాంపియన్ గుజరాత్ టైటాన్స్ అట్టిపెట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. వీరికి తోడు హార్డ్‌హిట్టర్ రాహుల్ తెవాటియా, షారుఖ్‌ఖాన్‌ను తిరిగి తీసుకునే సూచనలు ఉన్నాయి. భవిష్యత్ భారత కెప్టెన్‌గా భావిస్తున్న గిల్‌పై టైటాన్స్ భారీ ఆశలు పెట్టుకుంది. హార్దిక్ నిష్క్రమణతో గత సీజన్‌లో గిల్ జట్టును ముందుండి నడిపించాడు.




# మూడో టెస్టుకు హర్షిత్

## జట్టుతో చేరనున్న పేస్ బౌలర్



ముంబై: భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగే మూడో టెస్టు కోసం పేస్ బౌలర్ హర్షిత్ రాణాను జట్టులోకి తీసుకున్నారు. బుధవారం అతను జట్టుతో చేరతాడని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. ఈ సిరీస్ కోసం ఎంపిక చేసిన ట్రావెలింగ్ రిజర్వ్‌లలో ఢిల్లీకి చెందిన హర్షిత్ కూడా ఉన్నాడు. అయితే ఇప్పుడు ప్రధాన జట్టులోకి రానున్నాడని సమాచారం. నవంబర్ 1 నుంచి భారత్, కివీస్ మధ్య మూడో టెస్టు వాంఖడే మైదానంలో జరుగుతుంది. హర్షిత్‌కు ఇప్పటికే బోర్డర్%-%గావస్కర్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియాకు వెళ్లే భారత టెస్టు టీమ్‌లో చోటు లభించింది. దానికి ముందు ఒక టెస్టులో అతడిని ఆడిస్తే బాగుంటుందని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోంది. కివీస్‌తో ఇప్పటికే సిరీస్ కోల్పోయిన నేపథ్యంలో మూడో టెస్టులో ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు విశ్రాంతినిచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదే జరిగితే హర్షిత్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగు పెట్టవచ్చు. బంగ్లాదేశ్‌తో టి20 సిరీస్‌లకు ఎంపికైనా... హర్షిత్‌కు మ్యాచ్ ఆడే అవకాశం రాలేదు. మంగళవారం అస్సాంతో ముగిసిన రంజీ మ్యాచ్‌లో 7 వికెట్లు తీసిన హర్షిత్...ఢిల్లీ విజయంలో కీలక పాత్ర పోషించాడు. 10 మ్యాచ్‌ల ఫస్ట్‌క్లాస్ కెరీర్‌లో 24.00 సగటుతో రాణా 43 వికెట్లు పడగొట్టాడు.

## జీషన్ సిద్ధిక్‌కి, బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌కు బెదిరింపు
### ఒకరిని అరెస్టు చేసిన పోలీసులు




**ముంబాయి, (క్రైమ్ మిర్రర్):** మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిక్ హత్య తర్వాత ఆయన కుమారుడు, ఎన్సీపీ (అజిత్ పవార్) నేత జీషన్ సిద్ధిక్‌కి, బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌కు బెదిరింపు కాల్స్ వచ్చిన విషయం తెలిసిందే. చంపేస్తామంటూ సదరు గుర్తు తెలియని వ్యక్తులు బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ బెదిరింపు కాల్స్ అక్టోబర్ 25వ తేదీన వచ్చినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ బెదిరింపులపై జీషన్ సిద్ధిక్ కార్యాలయ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. బెదిరింపులకు పాల్పడింది నోయిడాకు చెందిన 20 ఏళ్ల వ్యక్తి మహ్మద్ తయ్యబ్‌గా గుర్తించారు. తాజాగా అతడిని అరెస్ట్ చేశారు. అక్టోబర్ 17న కూడా బెదిరింపులు.. ప్రాణాలతో ఉండాలన్నా, బిష్ణోయ్ గ్యాంగ్‌తో ఉన్న వైరానికి ముగింపు పలకాలంటే రూ.5 కోట్లు ఇవ్వాలంటూ సల్మాన్ ఖాన్‌ను హెచ్చరించారు. ఈ మేరకు ముంబై ట్రాఫిక్ పోలీసుల వాట్సప్ నంబర్‌కు అక్టోబర్ 17 రాత్రి మెసేజ్ చేశారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆ నంబర్ ఎవరిది, మెసేజ్ ఎక్కడి నుంచి వచ్చిందని కనుక్కొనే పనిలో పడ్డారు. ఈ కేసులో జంషెడ్‌పూర్‌కు 24 ఏళ్ల కూరగాయల అమ్మకందారుడు షేక్ హుస్సేన్ షేక్ మౌసిన్‌ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. జీషన్ సిద్ధిక్ అజిత్ పవార్‌కు చెందిన నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీలో ఇటీవలే చేరారు. కాంగ్రెస్ పార్టీ ఆగస్టులో జీషన్‌ను వెలివేసింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ నేపథ్యంలో ఆ చర్య తీసుకున్నది. ఇక త్వరలో జరగబోయే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బాంద్రా ఈస్ట్ నుంచి జీషన్ ఎన్సీపీ టికెట్‌పై పోటీ చేయనున్నారు. 2019 ఎన్నికల్లో ఆ స్థానం నుంచి వరుణ్ సర్దేశాయ్‌పై పోటీ చేసి గెలిచారు. మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ థాక్రే మేనల్లుడు వరుణ్‌పై ఆయన విజయం సాధించారు.

## భారీగా డిప్యూటీ కలెక్టర్లను బదిలీ

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఏపీలో భారీగా డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేశారు. 32 మందిని బదిలీచేస్తూ సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏడుగురు డిప్యూటీ కలెక్టర్లను ఏపీ సీఆర్‌డీఏలోకి పోస్టింగ్ ఇచ్చారు. ప్రొటోకాల్ డైరెక్టర్‌గా టి.మోహన్‌రావును నియమించారు. ఏపీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పి.రచనకు పోస్టింగ్ ఇచ్చారు. శ్రీకాళహస్తి దేవాలయం ఈవోగా బాపిరెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఏపీ శిల్పారామం సొసైటీ సీఈవోగా వి.స్వామినాయుడిని నియమించారు. సీసీఎల్ఏ సహాయ కార్యదర్శిగా డి.లక్ష్మారెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

## అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో తటస్థ వైఖరి
### వాషింగ్టన్ పోస్ట్ వెల్లడి

**న్యూయార్క్, (క్రైమ్ మిర్రర్):** మరో వారంలో అగ్రరాజ్యం అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న క్రమంలో ప్రచారం వేడెక్కుతోంది. పోటాపోటీ ప్రచారంలో ఇద్దరూ దూసుకుపోతున్నారు. ఈ ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్, రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బరిలోకి దిగారు. ఇరువురూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. గెలుపే లక్ష్యంగా ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. ఇక ఈ ఎన్నికల వేళ.. యూఎస్‌కు చెందిన ప్రముఖ వార్తాపత్రిక వాషింగ్టన్ పోస్ట్ ఊహించని షాక్ ఇచ్చింది. అధ్యక్ష ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థుల్లో ఎవరికీ మద్దతు ఇవ్వకూడదని వాషింగ్టన్ పోస్ట్ నిర్ణయించింది. ఈ నిర్ణయంతో వాషింగ్టన్ పోస్ట్ దాదాపు 2 లక్షల మంది సబ్‌స్క్రైబర్లను కోల్పోవాల్సి వచ్చింది. మరోవైపు వాషింగ్టన్ పోస్ట్ నిర్ణయాన్ని పత్రిక యజమాని, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ సమర్థించారు. అధ్యక్ష ఎన్నికల్లో క్రిడ్ ప్రోకోకు తావు లేదన్నారు. విశ్వసనీయత పెంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. సోమవారం మధ్యాహ్నం నాటికి 2 లక్షల మందికిపైగా వాషింగ్టన్ పోస్ట్ డిజిటల్ సబ్‌స్క్రిప్షన్‌లన రద్దు చేసినట్లు ఎన్‌పీఆర్ మీడియా అవుట్‌లెట్‌ను ఊటంకిస్తూ ఓ నివేదిక తెలిపింది. అన్ని రద్దులు వెంటనే అమలులోకి రావని ఎన్‌పీఆర్ నివేదిక పేర్కొంది. ఇక ఈ సంఖ్య పేపర్ చెల్లింపు సర్క్యులేషన్‌లో ఉన్న 2.5 మిలియన్ల సబ్‌స్క్రైబర్‌లలో 8 శాతంగా ఉన్నట్లు తెలిపింది. ఇందులో ప్రింట్ మీడియా కూడా ఉన్నట్లు పేర్కొంది. అలాగే పలువురు కాలమిస్టులు వాషింగ్టన్ పోస్ట్‌కు రాజీనామా చేసినట్లు ఎన్‌పీఆర్ నివేదించింది. అయితే, ఈ నివేదికపై స్పందన కోసం రాయిటర్స్ చేసిన అభ్యర్థనకు వాషింగ్టన్ పోస్ట్ నిరాకరించింది.

## శ్రీవారిని దర్శించుకున్న ఏపీ, తెలంగాణ మంత్రులు

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** తిరుమల, అక్టోబర్ 29: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు. శ్రీవారి దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉంచి ఆ శ్రీనివాసుడిని దర్శించుకుంటారు భక్తులు. వారాంతాలు, సెలవుల్లో శ్రీవారిని దర్శించుకునే వారి సంఖ్య మరింత పెరుగుతుంది. అలాగే శ్రీవారిని దర్శించుకుని భక్తులు తమ మొక్కులు చెల్లించుకుంటారు. ఇదిలా ఉండగా మంగళవారం తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన మంత్రులు శ్రీవారి సేవలో తరించారు. మంత్రులకు స్వాగతం పలికిన ఆలయ అధికారులు.. దర్శనానంతరం శ్రీవారి లడ్డూ ప్రసాదాలను వారికి అందజేశారు. అలాగే నిర్మాత నాగ వంశీ కూడా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.

## విమానాల బాంబు బెదిరింపు వెనుక మహారాష్ట్ర వ్యక్తి

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** పలు ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానాలకు ఇటీవల కాలంలో బాంబు బెదిరింపులు భారీగా పెరిగిన విషయం తెలిసిందే. గత 13 రోజుల్లో దాదాపు 300పైగా బెదిరింపులు వచ్చాయి. ఈ బెదిరింపులు వెనుక ఎవరున్నారు? అనే ప్రశ్నలు అందరి మదిలో ఎదురయ్యాయి. ఈ క్రమంలో కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్న నాగ్‌పూర్ పోలీసులు పురోగతి సాధించారు. మహారాష్ట్రలోని గోందియాకు చెందిన 35 సంవత్సరాల వ్యక్తికి గుర్తించారు. ఫేక్ బాంబు బెదిరింపుల వెనుక సదరు వ్యక్తి హస్తం ఉన్నట్లు సమాచారం. నాగ్‌పూర్ సిటీ పోలీస్ స్పెషల్ బ్యాంక్ ఆ వ్యక్తిని జగదీశ్ ఉకేయిగా గుర్తించినట్లు ఓ పోలీస్ అధికారి తెలిపారు. సదరు వ్యక్తి 2021లో ఓ కేసులో అరెస్టయ్యాడు. ఒకే ఉగ్రవాదంపై ఒక పుస్తకాన్ని రాశాడు. ప్రస్తుతం పరారీలో ఉన్నాడని.. డీసీపీ శ్వేతా ఖేద్కర్ నేతృత్వంలోని దర్యాప్తులో వెల్లడైందని తెలుస్తున్నది. ప్రధానమంత్రి కార్యాలయం, రైల్వేమంత్రి, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్, ఎయిర్‌లైన్ కార్యాలయాలు, డీజీపీ, రైల్వే ప్రొటక్షన్ ఫోర్స్, వివిధ ప్రభుత్వ సంస్థలకు ఈ-మెయిల్ ద్వారా బెదిరింపు మెయిల్స్ ఉకెయి పంపినట్లు పేర్కొన్నారు. ఇక మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఫడ్నవీస్‌కు సైతం బెదిరింపులు రావడంతో ఆయన భద్రతను పోలీసులు కట్టుదిట్టం చేశారు. అయితే, సదరు వ్యక్తి తనకు తెలిసిన రహస్య ఉగ్రవాద కోడ్‌లో మాట్లాడేందు.. ప్రధాని మోదీతో చర్చించేందుకు అవకాశం ఇవ్వాలని ఆ బెదిరింపుల్లో జగదీశ్ పేర్కొన్నట్లుగా అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నాడని.. పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టామని.. త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. ఉకెయిని పట్టుకునేందుకు ప్రస్తుతం సిట్‌ను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా.. గత 13 రోజుల్లో 300 భారతీయ విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఇందులో ఎక్కువగా సోషల్ మీడియా ద్వారా మాత్రమే బెదిరింపులు వచ్చాయని దర్యాప్తు సంస్థలు పేర్కొన్నాయి. సామాజిక మాధ్యమాల ద్వారానే ఎక్కువగా బెదిరింపులకు పాల్పడుతున్నట్లు పలు ప్రభుత్వ సంస్థలు పేర్కొన్నాయి. ఈ నెల 22న ఒకే రోజు ఇండిగో, ఎయిర్ ఇండియాకు చెందిన 13 విమానాలు సహా దాదాపు 50 విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

# పేదలకు ఉచితంగా మూడు సిలిండర్లు

### పథకం అమలుకు పరిపాలనా అనుమతులు
### రూ. 894.92కోట్ల విడుదలకు ఉత్తర్వులు జారీ
### 29నుంచి బుకింగ్ చేసుకునే అవకాశం



**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలెండర్‌లు ఇస్తామని ఇచ్చిన హామీ మేరకు దీపావళి నుంచి పథకం అమలు కోరుతూ రూ. 894.92కోట్లకు పరిపాలనా అనుమతులు జారీ చేసింది. ఇదే సమయంలో ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇచ్చేందుకు రూ.2684.75 కోట్లు ఖర్చవుతుందని ఉత్తర్వుల్లో వెల్లడించింది. ఈమేరకు జీవో ఆర్టీ నెంబర్ 38ని ప్రభుత్వ ఎక్స్ అఫీషియె కార్యదర్శి జి వీరపాండ్యన్ జారీ చేశారు. దీపం పథకం ద్వారా దీపావళి పండుగకు ఇళ్లల్లో వెలుగులు తెస్తుందని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. మహిళల ఇంటి ఖర్చులు తగ్గించడానికి ఉమ్మడి రాష్ట్రంలో 'దీపం' పథకం ఆనాడు అమల్లోకి తెచ్చాం. ఇప్పుడు ఉచిత గ్యాస్ సిలిండర్ల ద్వారా వారికి ఎంతో మేలు జరుగుతుంది. వంట గ్యాస్ కోసం ఖర్చు చేసే డబ్బులను గృహిణులు ఇతర అవసరాలకు వాడుకోవచ్చు. అందుకే ఆర్థిక సమస్యలు ఉన్నా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి శ్రీకారం చుట్టాం అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఒక్కొక్క పథకానికి దీపం వెలిగిస్తున్నారు.. రేపటి నుంచి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అందుబాటులోకి రానుంది.. సీఎం చంద్రబాబు వంటింటికి ఆర్థిక భరోసా ఇచ్చారని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల హామీల అమలు విషయంలో కూటమి ప్రభుత్వం స్పష్టతతో అడుగులు వేస్తోంది. ఇప్పటికే ఒక్కొక్కటిగా సూపర్ సిక్స్‌ని అమల్లోకి తీసుకొస్తోంది.ఈ క్రమంలో సూపర్ సిక్స్‌లో మహిళలకు ఇచ్చిన తొలి హామీని దీపావళి నుంచి అమల్లోకి తీసుకొస్తోంది.ప్రతి నాలుగు నెలలకు ఒకటి చొప్పున ఉచిత సిలిండర్ తీసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తోంది.ప్రస్తుతం గ్యాస్ బండ ధర రూ.876లో కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ రూ.25 పోను రూ.851 పూర్తిరాయితీ ఉంటుంది. ఏడాదికి 3 సిలిండర్లు తీసుకోవచ్చు. వాస్తవానికి దీపం పథ కాన్ని గత టీడీపీ హయాం లో అమల్లోకి తెచ్చా రు.ఇప్పుడు మళ్లీ ఉచిత సిలిండర్లను ఇవ్వనుండ డంతో గృహిణుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. జిల్లాలో లక్ష మంది లబ్ధిపొందనున్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లకు సంబంధించి ఇప్ప టికే ప్రభుత్వం జీవో జారీ చేసింది.ఈ నెల 29 నుంచి బుకింగ్స్ ప్రారంభించనున్నారు. దీపావళి (31) రోజున రాష్ట్ర స్థాయిలో సీఎం చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించిన వెంటనే మొదటి ఉచిత సిలిండర్‌ని ఇళ్లకు డెలివరీ చేస్తారు. ఉచిత సిలిండర్ బుక్ చేసుకోగానే ఒక ఎస్ఎంఎస్ లబ్దిదారుడి ఫోన్ నెంబరుకు వెళుతుంది. ఆన్‌లైన్‌లో గ్యాస్ సిలిండర్ ధర చెల్లించాలి. పట్టణాల్లో 24 గంటల్లో, గ్రామాల్లో 48 గంటల్లోపు ఆ సొమ్ము డీబీటీ విధానంలో లబ్దిదారుడి ఖాతాలో జమవుతుంది. విధివిధా నాలపై ఇప్పటికే ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శ కాలకు అనుగుణంగా పౌర సరఫరాల శాఖ అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఈ ఉచిత సిలిండర్లలో మొదటి బండను మార్చి 31వ తేదీ లోపు, రెండోది జూలై 31, మూడోది నవంబరు 31వ తేదీలోపు ఎప్పుడైనా తీసుకోవచ్చు. ఉచిత గ్యాస్ సిలిండర్లకు సంబంధించి లబ్దిదారులకు ఏదైనా సమస్య ఎదురైతే ఇబ్బంది పడకుండా ప్రభుత్వం టోల్ ఫ్రీ నెం.1967ని ఏర్పాటు చేసింది. లబ్దిదారులు ఆ నెంబరులో సంప్రదించవచ్చు. ఉచిత గ్యాస్ సిలిండర్లు పొందడానికి లబ్దిదారులు వారికి సిలిండర్ సరఫరా చేస్తున్న గ్యాస్ డీలర్ వద్ద ఈ-కేవైసీ చేయించుకోవాల్సి ఉంటుంది. జిల్లాలో సుమారు 5,53,000 తెల్లకార్డు దారులు ఉన్నారు. ప్రస్తుతం ఏపీ స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌తో కలిపి మొత్తం 41 డిస్ట్రిబ్యూషన్ కంపెనీల్లో దీపం పథకం కింద సింగిల్ సిలిండర్లు 162702, డబుల్ సిలిండర్లు 23506 ఉన్నాయి. ఈ లెక్కన చూస్తే పెద్ద సంఖ్యలో ఈ-కేవైసీ కావాల్సి ఉంది. మంగళవారం నుంచి బుకింగ్ ప్రారంభమవు తుంది. అంటే సోమవారం ఒకరోజే ఈ-కేవైసీకి సమయం ఉంటుంది. దీంతో పౌర సరఫరాల అధికారుల్లో హైరా నా మొద లైంది.ఎల్‌పీజీ కనెక్షను ఉన్న తెల్లరేషను కార్డుదారులకు ఈ-కే వైసీ పూర్తిచేయాలని ఆయా డీలర్లకు సూచించారు. ఈ-కేవైసీ చేయించుకోవాల్సిన వినియోగదారులు లక్షల్లో ఉండడంతో ఇబ్బందులు పడకుండా యంత్రాంగం చర్యలు తీసుకోకపోతే సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉంది.పౌర సరఫరాల జిల్లా అధికారి జిల్లాలో మొత్తం గ్యాస్ కనెక్షన్లు 1,06,772 మా త్రమేనని చెప్పారు. డబుల్ సిలిండర్లు 12 వేలు, ఉజ్వల కనెక్షన్లు 23 వేలు ఉన్నాయన్నారు. ఈ లెక్క ప్రకారం చూస్తే తెల్లరేషను కార్డుదారులకు ఆయన చెప్పిన గ్యాస్ కనెక్షన్ల సం ఖ్యకు పొంతన కుదరకపోవడం గమనార్హం. అధికారులు పూర్తిగా సమాయత్తం కాకపోతే మహిళల నుంచి ప్రభు త్వంపై విమర్శలు వచ్చే అవకాశం ఉంది.అందువల్ల ప్రజా ప్రతినిధులు తమ బాధ్యత నిర్వర్తించాల్సిన అవసరం ఉంది.

## ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది

### గుజరాత్ పర్యటనలో ప్రధాని మోడీ



**వదోధర, (క్రైమ్ మిర్రర్):** ప్రపంచం మొత్తం నేడు భారతదేశం వైపు చూస్తోందని, పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వివిధ దేశాల నేతలు మనకు స్నేహ హస్తం అందించేందుకు ఆశగా ఎదురు చూస్తున్నాయని ఆయన చెప్పుకొచ్చారు. గుజరాత్‌లోని అమ్రేలి జిల్లా లాఠీ ప్రాంతంలో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా రూ.4,800 కోట్లతో పెద్దఎత్తున అభివృద్ధి పనులను మోదీ ప్రారంభించారు. భారతదేశంలో ఉన్న విస్తృత అవకాశాలపై ఇప్పుడు ప్రపంచ దేశాలు చర్చిస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. మనం అంతర్జాతీయ వేదికలపై మాట్లాడుతుంటే పలు దేశాలు ఎంతో ఆతృతగా వింటున్నాయని చెప్పారు. ఇటీవల రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సులో పాల్గొన్న దేశాలు మనతో చేతులు కలిపేందుకు, భాగస్వామం అయ్యేందుకు ఉవిళ్లూరుతున్నాయని ప్రధాని చెప్పుకొచ్చారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశాలపై ప్రతీ దేశం తమను అడుగుతున్నాయని తెలిపారు. ప్రపంచ వేదికలపై భారత్ హవా నడుస్తోందని ప్రధాని మోదీ చెప్పారు. ఇటీవల భారత్ పర్యటనకు వచ్చిన జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ స్కోల్జ్ తమ దేశం ప్రతి సంవత్సరం 90వేల మంది భారతీయులకు వీసాలు మంజూరు చేస్తుందని ఢిల్లీ వేదికగా ప్రకటించారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఈ మేరకు అవకాశాలు పొందేందుకు నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన బాధ్యత దేశ యువతపై ఉందని ఆయన అన్నారు. మనం అభివృద్ధి చెందుతున్న కొద్దీ ప్రపంచ వేదికలపై భారతదేశం ప్రభావం పెరుగుతోందని చెప్పుకొచ్చారు. ప్రపంచం మొత్తం భారతదేశాన్ని కొత్త కోణంలో చూస్తోందని అన్నారు. విదేశీలు ఇండియా సామర్థ్యాన్ని గుర్తించడం ప్రారంభించారని ప్రధాని చెప్పుకొచ్చారు. నేడు ప్రపంచం మొత్తం మనం చెప్పిన ప్రతి విషయాన్ని శ్రద్ధగా వింటోందని మోదీ అన్నారు. మ్రేలి జిల్లాలో 2007లో డెయిరీ కోఆపరేటివ్‌ను ప్రారంభించినప్పుడు దానికి అనుబంధంగా కేవలం 25 గ్రామాలు మాత్రమే ఉన్నాయని ప్రధాని మోదీ అన్నారు.

## విల్లా కోంటే రూ.4 కోట్ల కారు ఫ్రీ

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** నోయిడాకు చెందిన ఓ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ బంపర్ ఆఫర్ ప్రకటించింది. తమ లగ్జరీ విల్లాలను కొనుగోలు చేసిన వారికి ఇటలీకి చెందిన సూపర్ లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆటోమోబిలి లాంబోర్గిని కారును కాంప్లిమెంటరీ కింద అందజేయనున్నట్లు తెలిపింది. నోయిడాలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ అయిన జేపీ గ్రీన్స్.. గ్రేటర్ నోయిడాలో 3 బిహెచ్, 4 బిహెచ్, 5 బిహెచ్, 6 బిహెచ్ సహా పలు విల్లాలను నిర్మించింది. వీటి ధరలు రూ.51 లక్షల నుంచి రూ.30 కోట్ల వరకూ నిర్ణయించింది. కొనుగోలు దారులను ఆకర్షించేందుకు ఆఫర్‌ను కూడా ప్రకటించారు. ఈ మేరకు రియల్టర్ గౌరవ్ గుప్తా తమ సంస్థ నిర్మించిన అల్ట్రా ప్రీమియం విల్లాలను కొనుగోలు చేసే వారికి సోషల్ మీడియా వేదికగా బంపర్ ఆఫర్‌ను ప్రకటించారు. రూ.26 కోట్ల కంటే ఎక్కువ ధర కలిగిన విల్లాను కొంటే రూ.4 కోట్ల కంటే ఎక్కువ విలువైన కాంప్లిమెంటరీ లాంబోర్గినీ ఉరస్ ఇవ్వనున్నట్లు తెలిపారు.



## ఆరురోజులు తరువాత మెరుగుపడిన గాలిలో నాణ్యత

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** దేశరాజధాని ఢిల్లీలో వరుసగా ఆరు రోజుల తర్వాత మంగళవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ కాస్త మెరుగుపడింది. అయినప్పటికీ ప్రమాదకర స్థాయిలోనే కొనసాగుతోంది. కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. మంగళవారం ఉదయం 9 గంటలకు దేశరాజధాని ఢిల్లీలో ఏక్యూఐ 272గా నమోదైంది. అత్యధికంగా ముండకా ప్రాంతంలో ఏక్యూఐ 327 తో అధ్వాన స్థితికి చేరినట్లు తెలిపింది. ఇక ఆనంద్ విహార్‌లో 318, అయా నగర్‌లో 313, వజీర్‌పూర్‌లో 307, పట్‌పర్ గంజ్‌లో 296, ఆర్కేపురంలో 295, రోహిణి ప్రాంతంలో 287, 2 లో 265, ఐటీవో ప్రాంతంలో 261, లోధీ రోడ్డులో 255, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రాంతంలో 247, అరబిందో మార్గ్‌లో 240గా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నమోదైనట్లు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తెలిపింది. ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్ నివేదిక ప్రకారం.. గాలి నాణ్యత 447కు పడిపోవడం అంటే దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించవచ్చు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 0-100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉంది, కాలుష్యం లేదని, 100-200 మధ్య ఉంటే గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని అర్థం. ఇక 200-300 మధ్య ఉంటే గాలి నాణ్యత అధ్వాన్నంగా ఉందని, 300-400 మధ్య ఉంటే గాలి నాణ్యత మరింత అధ్వాన్నంగా ఉందని, 400-500 మధ్య ఉంటే కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉందని అర్థం చేసుకోవచ్చు. కాగా, ఈ మధ్య ఢిల్లీలో వాయు కాలుష్యం ఆందోళనకరంగా మారుతున్న విషయం తెలిసిందే.

# రామ్‌చరణ్ స్క్రీన్ షేర్ చేసుకోవాలని ఉంది

## బాలీవుడ్ నటి, మాజీ ప్రపంచ సుందరి మానుషి చిల్లర్



ఆపరేషన్ వాలెంటైన్'తో తెలుగువారికి పరిచయమైన బాలీవుడ్ నటి, మాజీ ప్రపంచ సుందరి మానుషి చిల్లర్. ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులు చేస్తున్న ఆమె .. రామ్‌చరణ్‌ను తాను ఎంతగానో అభిమానిస్తున్నట్లు చెప్పారు. 'చరణ్ అంటే నాకెంతో ఇష్టం. డ్యాన్స్ అద్భుతంగా ఉంటుంది. ఎప్పటి నుంచో ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవాలని అనుకుంటున్నా. నా తదుపరి తెలుగు సినిమా ఆయనతోనే ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. 'బడే మియా ఛోటే మియా' కోసం వయసులో తనకంటే 30 ఏళ్లు పెద్దవాడైన అక్షయ్ కుమార్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడంపై ఆమె స్పందించారు. 'ఈ విషయంపై ప్రతి ఒక్కరికీ విభిన్న అభిప్రాయాలు ఉన్నాయి. వయసులో పెద్దవారైన పలువురు స్టార్ హీరోలతో కలిసి నటించడానికి నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. ఎందుకంటే, స్టార్స్‌తో స్క్రీన్ షేర్ చేసుకున్నప్పుడు ఎక్కువ మంది ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించవచ్చు. అక్షయ్ కుమార్ సూపర్ స్టార్. ఆయనతో వర్క్ చేయడాన్ని నేనెంతగానో ఎంజాయ్ చేశా. ఎంతోమంది ఆయనతో స్క్రీన్ షేర్ చేసుకోవాలనుకుంటారు. కొంతమందికి మాత్రమే ఆ అవకాశం లభిస్తుంది. తమ చిత్రాల్లోకి నటీనటులుగా ఎవరిని తీసుకోవాలనేది పూర్తిగా దర్శకుల నిర్ణయం. కాబట్టి దాని గురించి నేను పెద్దగా మాట్లాడాలనుకోవడం లేదు. అగ్ర నటులతోనే కాకుండా యువ హీరోల చిత్రాల్లోనూ నటించాలనుకుంటున్నా' అని ఆమె తెలిపారు. 2017లో మిస్ వరల్డ్ కిరీటాన్ని గెలుచుకున్నారు మానుషి చిల్లర్. అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన 'సామ్రాట్ పృథ్వీరాజ్'తో ఆమె తెరంగేట్రం చేశారు.



# ఆ న్యూస్ చూసి షాక్ అయ్యా!

సినిమా ప్రచారంలో భాగంగా విడుదల చేసిన ఫొటోలను సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారానికి వాడుకోవడం కథానాయికలకు ఇబ్బందిగా మారుతున్నది. గతంలో ఓ తమిళ చిత్ర ప్రారంభోత్సవం సందర్భంగా దర్శకుడితో కలిసి సాయిపల్లవి దిగిన ఫొటోను సోషల్‌మీడియాలో వైరల్ చేసి.. వారిద్దరికి పెళ్లయినట్లుగా ఫేక్‌న్యూస్‌ను ప్రచారం చేశారు. ఆ ఫొటోలో వారిద్దరూ మెడలో పూలదండలు వేసుకొని ఉండటంతో నిజంగానే పెళ్లయిపోయిందని అందరూ అనుకున్నారు. తాజాగా ఇలాంటి పరిస్థితే కథానాయిక ప్రియాంక అరుళ్ మోహన్‌కు ఎదురైంది. తమిళ నటుడు జయం రవితో ఆమె 'బ్రదర్' అనే చిత్రంలో నటిస్తున్నది. ప్రమోషన్‌లో భాగంగా ఇటీవల ఓ స్టిల్‌ను విడుదల చేశారు. అందులో జయం రవి, ప్రియాంక మెడలో పూలదండలు వేసుకొని ఉన్నారు. ఈ ఫొటో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ప్రియాంక మోహన్ నిశ్చితార్థం జరిగిందంటూ వార్తలొచ్చాయి. ఈ విషయంపై ఆమె స్పందించింది. సోషల్‌మీడియాలో వచ్చిన కథనాలు చూసి షాక్ అయ్యానని పేర్కొంది. 'ఈ ఫొటో చూసి నిజమని నమ్మిన చాలా మంది తెలుగు ఇండస్ట్రీ మిత్రులు నాకు ఫోన్ చేసి శుభాకాంక్షలు చెప్పారు. అసలు ఏం జరుగుతుందో నాకు అర్థం కాలేదు. అది సినిమా స్టిల్ అని అందరితో చెప్పాల్సివచ్చింది. అసలు ఇలాంటి ఫొటో ఎందుకు రిలీజ్ చేశారని సినిమా టీమ్‌పై కోపమొచ్చింది.' అని ప్రియాంక మోహన్ చెప్పింది.

# ఫౌజీ పోరాటాలు

హీరోలు ఒకేసారి రెండుమూడు సినిమాలు చేసే రోజులు కావివి. ఒక సినిమానే ఏళ్ల తరబడి లాగుతున్న రోజులివి. కానీ ప్రభాస్ ప్రయాణం మాత్రం అందుకు భిన్నంగా ఉంది. ఒకే టైమ్‌లో రెండు మూడు సినిమాలను కానిచ్చేస్తున్నారాయన. మొన్నటిదాకా 'రాజా సాబ్' షూటింగ్‌లో బిజీబిజీగా గడిపారు ప్రభాస్. ఇప్పుడు ఆ సినిమాకు కాస్త గ్యాప్ ఇచ్చి, 'ఫౌజీ' సెట్‌లోకి అడుగుపెట్టారట. హను రాఘవపూడి డైరెక్షన్‌లో పీరియాడిక్ వార్ అండ్ రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతున్నది. పీరియాడిక్ వార్ సీన్స్‌ని ప్రస్తుతం ప్రభాస్‌పై చిత్రీకరిస్తున్నారని సినీ సర్కిల్స్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. ఈ షెడ్యూల్ 20 రోజులపాటు జరుగుతుందట. ఇమాన్వి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మక మైత్రీమూవీమేకర్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న విషయం తెలిసిందే. విశాల్ చంద్రశేఖర్ సంగీత దర్శకుడు.



# లీడ్ రోల్.. నా డ్రీమ్!

మలైకా అరోరా.. ఐదు పదుల వయసులోనూ పాతికేళ్ల పడుచులకు ఏమాత్రం తీసిపోని సౌందర్యరాశి. సినిమాలతో సంబంధం లేకుండా నిత్యం వార్తల్లో నిలిచే బాలీవుడ్ బ్యూటీ! ఆమె గురించిన ప్రతి వార్తా ఓ సెన్సేషనే! అది అర్బాజ్ ఖాన్‌తో విడాకులైనా.. అర్జున్ కపూర్‌తో డేటింగ్ ముచ్చటైనా.. సోషల్ మీడియాలో చర్చ సాగాల్సిందే! తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మలైకా అరోరా.. తన వ్యక్తిగత, వృత్తి జీవితం గురించి కొన్ని విషయాలు పంచుకున్నది. తాను ఇప్పుడు ఎలాంటి విచారం లేకుండా జీవిస్తున్నాననీ వెల్లడించింది. 'నాపై వచ్చే విమర్శలు నన్నెప్పుడూ బాధించలేదు. పైగా ఆ ప్రతికూలతల నుంచే ఎన్నో కొత్త విషయాలను నేర్చుకున్నా! అంతేకాదు.. వ్యక్తిగతంగా, వృత్తిపరంగానూ నేనిప్పుడు మంచి పొజిషన్‌లోనే ఉన్నా. దానికి కారణం.. నేను తీసుకున్న నిర్ణయాలే!' అంటూ చెప్పుకొచ్చింది. ఇక కెరీర్ గురించి మాట్లాడుతూ.. 'చాలా సినిమాల్లో అతిథి పాత్రలు, ప్రత్యేక గీతాల్లోనే నటించా. నేనే ప్రధాన పాత్రలో ఓ సినిమా చేయాలని ఉన్నది!' అంటూ తన మనసులో మాట బయటపెట్టింది మలైకా. అర్బాజ్ ఖాన్‌తో విడాకుల తర్వాత.. తనకన్నా చిన్నవాడైన అర్జున్ కపూర్‌తో డేటింగ్ కొనసాగించింది మలైకా! తాజాగా, వీరిద్దరూ విడిపోయారనే వార్త.. బీటౌన్‌లో షికారు చేస్తున్నది. ఆ బ్రేకప్‌ను ఉద్దేశించే మలైకా ఇలా మాట్లాడిందంటూ నెట్టింట చర్చ నడుస్తున్నది.



# అమ్మాయి ఔనంది ఏకంగా..

ప్రియదర్శి, రూపా కొడువాయూర్ జంటగా ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'సారంగపాణి జాతకం'. ప్రతిష్టాత్మక శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ జరుగుతున్నది. డిసెంబర్ 20న సినిమా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమా నుంచి తొలి పాటను మేకర్స్ విడుదల చేశారు. 'సారంగో సారంగా.. అమ్మాయి ఔనంది ఏకంగా.. సారంగో సారంగా ఆనందాలందుకో అనేకంగా..' అంటూ సాగే ఈ పాటను రామజోగయ్యశాస్త్రి రాయగా, వివేక్ సాగర్ స్వరపరిచారు. ఆర్మాన్ మాలిక్ ఆలపించారు. 'హీరో ప్రేమకథకు మూలాధారం ఈ పాట. నిత్యజీవితంలో తనకు తారసపడేవారితో కథానాయకుడు సారంగపాణి తన ప్రేమని ఎలా ఆవిష్కరించాడో ఈ పాట చూస్తే తెలుస్తుంది. హైదరాబాద్‌లోని విభిన్న ప్రదేశాల్లో ప్రియదర్శి, రూప కొడువాయూర్‌లపై వినూత్నంగా ఈ పాటను చిత్రీకరించాం. ఇందులో సరికొత్త ప్రియదర్శిని చూస్తారు' అని దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ తెలిపారు. నరేశ్, తనికెళ్ల భరణి, అవసరాల శ్రీనివాస్, వెన్నెల కిశోర్, వైవా హర్ష తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: పీజీ విందా, సహనిర్మాత: చింతా గోపాలకృష్ణారెడ్డి.



# మూడుతోనే ముగిద్దామనుకున్నా

కండ్లతోనే కోటి భావాలను పలికించడం.. ఒక్క కాజోల్‌కే చెల్లింది! 90లనాటి కుర్రకారును తన మత్తు కండ్ల మాయలో పడేసి.. ఓలలాడించింది. 30 ఏండ్ల సుదీర్ఘ సినీ ప్రయాణంలో ఎన్నో మరుపురాని చిత్రాలను తన ఖాతాలో వేసుకున్నది. అయితే.. పరిశ్రమకు వచ్చిన తొలినాళ్లలోనే నటనను విడిచి పెట్టాలనుకున్నట్లు కాజోల్ చెప్పుకొచ్చింది. తన తాజా చిత్రం 'దో పట్టి' ప్రమోషన్‌లో భాగంగా.. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నది ఈ బాలీవుడ్ సీనియర్ హీరోయిన్. మూడో చిత్రంతోనే చిత్రసీమకు గుడ్‌బై చెప్పేద్దామని భావించానని వెల్లడించింది. ఇంకా ఏం చెప్పిందంటే.. 'నేను ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో 'ఉధార్ కీ జిందగీ' అనే సినిమా చేశా. అది నా మూడో చిత్రం. అప్పటికి నాకు 18 ఏండ్లు ఉంటాయేమో! అప్పుడు ఇండస్ట్రీ అంతా కొత్తగా అనిపించేది. మూడో సినిమాకే ఎంతో అలసిపోయినట్లు భావించాను. భారీస్థాయి సినిమాలు చేయలేనేమో అనుకునేదాన్ని. దాంతో నటనకు గుడ్‌బై చెప్పాలనుకున్నా! అదే సమయంలో షారూక్ ఖాన్‌తో 'బాజీగర్' చేస్తున్నా! అప్పుడే షారుక్ నాకు ఓ అద్భుతమైన సలహా ఇచ్చాడు. అది నాకింకా గుర్తుంది. 'మీకు నటన తెలుసు. మీరు అద్భుతంగా చేస్తున్నారు. కానీ, ఇంకా నేర్చుకోవాలి!' అంటూ ప్రోత్సహించాడు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.